


# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.


సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326


రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 272 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 8 ఫిబ్రవరి 2026 | వెల : 4/-


### రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో

# పడకండి



- ప్రజా సమస్యలపైనే సమరం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు
- తెలంగాణ గడ్డపై ప్రస్తుతం ఒక వికృతమైన రాజకీయ క్రీడ నడుస్తోంది
- పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి, మన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్
- నేడు అధికార గర్వంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ గారి వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నారు

హైదరాబాద్

కేవలం తన వైఫల్యాలను హామీల అమలును కప్పిపుచ్చుకోవడానికి కీలకమైన మున్సిపల్ ఎన్నికల వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిట్ల దండకం అందుకున్నారని, రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్ లో పడవద్దని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ గడ్డపై ప్రస్తుతం ఒక వికృతమైన రాజకీయ క్రీడ నడుస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని - మిగతా3లో



### మలేసియా ప్రధాని అన్వర్, నేను ఎప్పటి నుంచో స్నేహితులం

- ప్రధాని నరేంద్ర మోదీ
- ఆయన ప్రధాని కాకముందు నుంచే తనకు పరిచయం ఉందన్న మోదీ
- భారత సంతతి కమ్యూనిటీ ఉన్న రెండో అతిపెద్ద దేశం మలేసియా అన్న మోదీ
- తమిళ సంతతికి చెందిన వారు మలేసియాలో దశాబ్దాలుగా ఉంటున్నారన్న మోదీ

## క్యాష్ పట్టు...

# ఓటు పట్టు

### ఎన్నికల్లో కాసులతోనే ప్రచారం




- గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీల అభ్యర్థులు వ్యూహాలు
- ఇక ఎన్నికల వేళ ఏరులై పారుతున్న మద్యం, డబ్బు
- కొన్నిచోట్ల అయితే రాజకీయం అసలు రంగు బయటపడుతోంది
- స్థిరాస్తి, మైనింగ్, కాంట్రాక్టర్లు, మద్యం వ్యాపారాల్లో ఉన్నవారు పోటీకి సై అంటున్నారు
- గతంలో ప్రజా జీవితంలో ఉన్నవారు, రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్న ఫ్యామిలీల నుంచే పోటీ చేసేవారు

హైదరాబాద్

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీల అభ్యర్థులు వ్యూహాలు రచిస్తున్నారు. ఇక ఎన్నికల వేళ మద్యం, డబ్బు ఏరులై పారుతోంది. కొన్నిచోట్ల అయితే రాజకీయం అసలు రంగు - మిగతా3లో

## 'రైతే ఎప్పటికీ రారాజు'..

- అమెరికా ఒప్పందంలో స్పష్టం!
- మధ్యంతర వాణిజ్య ఒప్పందం మన దేశీయ వ్యవసాయ రంగానికి ఒక గొప్ప ఊరటను అందించింది
- ఈ ఒప్పందంలో అమెరికా.. భారతీయ ఉత్పత్తులపై విధిస్తున్న దిగుమతి సుంకాలను గతంలో ఉన్న 50 శాతం నుండి ఏకంగా 18 శాతానికి తగ్గించింది



## భారత వ్యాక్సిన్లు రాకపోవడం మా ఆర్థిక వ్యవస్థకు భారంగా మారింది

- భారత్ నుంచి అందుబాటు ధరలో లభించే వ్యాక్సిన్ల సరఫరా నిలిచిపోయిందని వెల్లడి
- వ్యాక్సిన్ల దిగుమతి కోసం వందల మిలియన్ డాలర్లు ఖర్చవుతున్నాయన్న మంత్రి
- కరోనా సమయంలో భారత్ నుంచి కొవిడ్ వ్యాక్సిన్లు వచ్చినట్లు వెల్లడి



## 'చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించాల్సిన రోజు ఇది

- రైతులకు నష్టం లేదు'- ట్రేడ్ డీల్‌పై గోయల్
- అమెరికా, భారత్ ట్రేడ్ డీల్‌పై పీయూశ్ గోయల్ కీలక వ్యాఖ్యలు
- ఇరు దేశాల బంధాల మధ్య ఇది సువర్ణాధ్యాయమన్న కేంద్రమంత్రి



## బీజేపీతో బీఆర్ఎస్

# కలిసిపోయింది

- కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయి
- మోదీని చూసి ఓటేస్తే గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే ఆయన్ను అడగలేం కదా?
- గులాబీ బాస్ కేసీఆర్ రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి
- వికారాబాద్‌లో సీఎం పర్యటన
- గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే, మోదీని అడగలేమని వెల్లడి
- అప్పులున్నా ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తున్నాం
- గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన



వికారాబాద్

ఓట్లు కావాలి కానీ ప్రజా సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? రేవంత్ రెడ్డి నిలదీశారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు కోసం రూ.38 వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి పూనుకున్నారని అన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ నాయకుడని చెప్పుకునే కేసీఆర్, రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని, కేసీఆర్ మనోడు కాదని పరాయి వాడని పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారని, ఏపీ మాజీ మంత్రి రోజా పెట్టిన చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పారని ఆరోపించారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టేందుకు - మిగతా3లో



## రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా గడువు

- గడువులోగా లక్ష్యం నెరవేరకపోతే ట్రంప్ యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకువస్తుందని వెల్లడి
- యుద్ధానికి తెరదించేందుకు అన్ని విధాలా సహకరిస్తామని అమెరికా హామీ ఇచ్చిందని వెల్లడి
- యుద్ధం ముగింపునకు కచ్చితమైన షెడ్యూల్ కావాలని అమెరికా అడిగిందన్న జెలెన్‌స్కీ

## నగరపాలక సంస్థలుగా మల్కాజిగిరి, సైబరాబాద్

- గ్రేటర్‌లో 6 కొత్త జోన్లు!
- జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించనున్న ప్రభుత్వం
- నగరపాలక సంస్థలుగా హైదరాబాద్, మల్కాజిగిరి
- ఆరుజోన్లకు పరిమితం కానున్న గ్రేటర్ హైదరాబాద్
- 17 ఏళ్ల తర్వాత ప్రత్యేక అధికారి పాలన




హైదరాబాద్

300 డివిజన్లతో దేశంలోనే అతి పెద్ద మహానగరంగా విస్తరించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ)ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 10వ తేదీన మూడు కార్పొరేషన్లుగా విభజించనుంది. ఈ నేపథ్యంలోనే ఆయా కార్పొరేషన్లు ఏ విధంగా ఏర్పాటు కానున్నాయి? వాటి పేర్లు ఏంటి? ఎంత జనాభాతో ఏర్పాటు కాబోతున్నాయనే ప్రశ్నలు హైదరాబాద్ నగరవాసుల్లో తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. అదే సమయంలో ప్రస్తుత కార్పొరేటర్ల పదవీకాలం పూర్తవనుండటంతో తర్వాత నగర పాలన ఏ విధంగా ఉండనుందనేటువంటి చర్చ ప్రస్తుతం జరుగుతోంది. భాగ్యనగరంలో 17 ఏళ్ల తర్వాత స్పెషల్ ఆఫీసర్ పాలన రాబోతుంది. పాలకమండలి లేనప్పుడు మేయర్‌కు సమాన హోదాలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ప్రత్యేక అధికారులను నియమించి పరిపాలనను నిర్వర్తిస్తుంది. చివరి సారిగా 2008 సెప్టెంబరు 4వ తేదీ నుంచి 2009 డిసెంబరు 4వ తేదీ వరకు ఎస్.పి.సింగ్ కమిషనర్, ప్రత్యేక అధికారి హోదాలో జీహెచ్ఎంసీ పరిపాలన బాధ్యతలను చేపట్టారు. ఆయనకు ముందు అంటే 12 మున్సిపాలిటీలను - మిగతా3లో

## రాజకీయ దురుద్దేశంతో చేసిన ఆరోపణ

- 1980లోనే ఓటరు జాబితాలోకి నా పేరు చేరలేదు
- పౌరసత్వంపై కోర్టుల విచారణ రాజ్యాంగ విరుద్ధం
- అది ఎన్నికల సంఘం పరిధిలోని అంశం
- 1980లోనే సోనియాకు ఓటు హక్కు వచ్చిందనే ఆరోపణ అబద్ధం
- ఢిల్లీ సెషన్స్ కోర్టులో సోనియా తరఫు న్యాయవాదులు



# భారత వ్యాక్సిన్లు రాకపోవడం మా ఆర్థిక వ్యవస్థకు భారంగా మారింది

పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ నుంచి అందుబాటు ధరల్లో లభించే వ్యాక్సిన్ల సరఫరా నిలిచిపోవడం పాకిస్థాన్‌కు ఆర్థికంగా భారంగా మారిందని ఆ దేశ ఆరోగ్య మంత్రి ముస్తఫా కమల్ వెల్లడించారు. భారత వ్యాక్సిన్లు గత ఏడాది నుంచి రావడం లేదని అన్నారు. వీటి దిగుమతి కోసం వందల మిలియన్ డాలర్లు ఖర్చవుతోందని, ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు పెను భారంగా మారిందన్నారు. ప్రస్తుతం ప్రతి సంవత్సరం 400 మిలియన్ డాలర్లతో వ్యాక్సిన్లను దిగుమతి చేసుకుంటున్నామని, వీటిలో 49 శాతం ఖర్చులను 'గావీ' (గ్లోబల్ అలయన్స్ ఫర్ వ్యాక్సిన్ అండ్ ఇమ్యునైజేషన్) ద్వారా పని చేసే అంతర్జాతీయ సంస్థలు, మిగతా 51 శాతం ప్రభుత్వం భరిస్తోందని వెల్లడించారు. స్థానికంగా వ్యాక్సిన్ ఉత్పత్తి ప్రారంభించకపోతే 2031 నాటికి దిగుమతి కోసం రూ.10 వేల కోట్ల వరకు ఖర్చు పెట్టాల్సి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పటికి వ్యాక్సిన్ల



సరఫరాకు అంతర్జాతీయ సహకారం ముగిసిపోతుందని అన్నారు. అత్యంత పేద దేశాల్లోని పిల్లలకు వ్యాక్సిన్ అందించడానికి 'గావీ' పనిచేస్తుంది. 'గావీ' సాయంతో పాకిస్థాన్ అత్యంత చౌకగా టీకాలను సేకరించేది. వీటిలో ఎక్కువగా భారత్ నుంచే వస్తాయని, అవి అందుబాటు ధరల్లో ఉంటాయని పాకిస్థాన్ మంత్రి వెల్లడించారు. కరోనా సమయంలో లక్షలాది కొవిడ్ వ్యాక్సిన్లను భారత్ నుంచి సేకరించడానికి 'గావీ' సహాయం చేసిందని అన్నారు. పాకిస్థాన్ ప్రభుత్వం ప్రస్తుతం పౌరులకు 13 రకాల వ్యాక్సిన్లను ఉచితంగా అందిస్తోంది. అయితే ఏ వ్యాక్సిన్‌ను కూడా స్థానికంగా ఉత్పత్తి చేయడం లేదు. 24 కోట్ల జనాభాతో ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన ఐదో దేశంగా పాకిస్థాన్ ఉంది. ప్రతి సంవత్సరం 62 లక్షల జననాలు నమోదవుతుండటంతో వ్యాక్సిన్లకు డిమాండ్ పెరిగింది.

# 'చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించాల్సిన రోజు ఇది

భారత్ అమెరికా మధ్య కుదిరిన తాత్కాలిక వాణిజ్య ఒప్పందం దేశ ఆర్థికాభివృద్ధి దిశలో ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ఈ రోజు భారత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన రోజని ఆయన పేర్కొన్నారు. శనివారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, ఒప్పందం వల్ల రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కళాకారులు, యువతకు భారీ లాభాలు చేకూరనున్నాయని స్పష్టం చేశారు. అమెరికా ఇప్పటివరకు భారత ఎగుమతులపై విధిస్తున్న 50 శాతం సుంకాలను గణనీయంగా తగ్గించి 18 శాతానికి తీసుకువచ్చిందని గోయల్ వెల్లడించారు. అంతేకాదు, కొన్ని కీలక వస్తువులపై సున్నా శాతం సుంకాలు విధించనున్నట్లు చెప్పారు. దీంతో భారత ఎగుమతిదారులకు ప్రపంచంలోనే అతిపెద్ద 30 ట్రిలియన్ డాలర్ల అమెరికా మార్కెట్ మరింతగా తెరుచుకుందని తెలిపారు. "భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే ప్రయాణంలో ఇది కీలక దశ. ప్రధాని నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఫిబ్రవరి 2025లో ప్రారంభమైన చర్చలు ఇప్పుడు ఫలితాన్నిచ్చాయి. భారత ఉత్పత్తులకు అమెరికా మార్కెట్‌లో అపూర్వ అవకాశాలు లభించనున్నాయి" అని మంత్రి పేర్కొన్నారు.

**మేకిన్ ఇండియాకు మరింత బలం**

ఈ ఒప్పందం వల్ల ముఖ్యంగా శ్రమాధారిత రంగాలకు ఎక్కువ లాభం ఉంటుందని గోయల్ చెప్పారు. వస్త్రాలు, దుస్తులు, లెదర్, పాదరక్షలు, బొమ్మలు, రత్నాలు,



ఆభరణాలు, ప్లాస్టిక్, రబ్బర్ ఉత్పత్తులు, హోమ్‌డెకర్, యంత్రాల తయారీ రంగాల్లో ఎగుమతులు గణనీయంగా పెరిగే అవకాశముందని తెలిపారు. వీటి ద్వారా లక్షలాది ఉద్యోగాలు సృష్టి అవుతాయని, ముఖ్యంగా మహిళలు, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. జెమ్స్ అండ్ జ్యువెలరీ, జనరిక్ ఫార్మాస్యూటికల్స్, విమాన భాగాలు వంటి కొన్ని ఉత్పత్తులపై అమెరికా సుంకాలను పూర్తిగా రద్దు చేయనున్నట్లు గోయల్ వెల్లడించారు. దీంతో భారత తయారీ రంగం పోటీతత్వం పెరిగి మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి మరింత బలం చేకూరుతుందని అన్నారు.

**గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం**

రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ పడలేదని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. భారత రైతుల వ్యవసాయ ఉత్పత్తులు అమెరికాకు సున్నా సుంకంతో ఎగుమతి కానున్నాయని, అయితే అమెరికా రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో ఎలాంటి సుంక రాయితీలు ఇవ్వలేదని తెలిపారు. అలాగే జన్యుమార్పిడి (+వీ) ఆహార ఉత్పత్తులకు భారత మార్కెట్‌లో అనుమతి ఉండదని చెప్పారు. భారత్ నుంచి మసాలా దినుసులు, టీ, కాఫీ, కొబ్బరి నూనె, జీడిపప్పు, అరటి, మామిడి, అనాస, అవకాడో, పుట్టగొడుగులు, పలు పండ్లు, కూరగాయలు, బేకరీ ఉత్పత్తులకు కూడా భారీ అవకాశాలు లభించనున్నాయని మంత్రి వివరించారు. దీని వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు.

**భారత ఆర్థిక వ్యవస్థకు ఊతం**

"భారత రైతులు, ఎంఎస్ఎంఈలు, కళాకారులు, శిల్పులు ఎవరికీ నష్టం జరగదు. మేము వారి ప్రయోజనాలను పూర్తిగా కాపాడాం. ఈ ఒప్పందం వారికే లాభం చేకూరుస్తుంది" అని గోయల్ చెప్పారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సంభల్‌కు చెందిన ఓ హస్తకళాకారుడు ఇప్పుడైనా తమ ఉత్పత్తులకు కొత్త ఆర్డర్లు వస్తాయని ఆనందం వ్యక్తం చేశాడని గోయల్ ఉదాహరణగా చెప్పారు. ఇలాంటి చిన్న వ్యాపారులు, కళాకారులకు ఈ ఒప్పందం ఆశాకిరణంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అమెరికా, భారత్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 2030 నాటికి ప్రస్తుత 191 బిలియన్ డాలర్ల నుంచి 500 బిలియన్ డాలర్లకు పెంచాలనే లక్ష్యంతో వాణిజ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. దీర్ఘకాలంలో ఇది భారత ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ఊతమిస్తుందని పేర్కొన్నారు.

# రాజకీయ దురుద్దేశంతో చేసిన ఆరోపణ

భారత పౌరసత్వాన్ని పొందడానికి మూడేళ్లు ముందే, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ పేరును ఓటరు జాబితాలో చేర్చారనే అభియోగాన్ని సోనియా తరఫు న్యాయవాదులు ఖండించారు. 1980లోనే న్యూఢిల్లీ పరిధిలో ఓటర్ల జాబితాలో సోనియా పేరును చేర్చారనే ఆరోపణ పూర్తిగా రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదని ఢిల్లీ సెషన్స్ కోర్టుకు వారు తెలిపారు. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు అడ్వకేట్, సెంట్రల్ ఢిల్లీ కోర్ట్ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వికాస్ త్రిపాఠి సోనియాగాంధీపై ఈ ఆరోపణ చేశారు. ఈ మేరకు అభియోగంతో తొలుత 2025 సెప్టెంబరు 11న ఆయన ఢిల్లీలోని మెజిస్ట్రీరియల్ కోర్టులో క్రిమినల్ ఫిర్యాదు పిటిషన్ వేశారు. అయితే కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో ఆయన ఇదే అంశంపై ఢిల్లీలోని సెషన్స్ కోర్టులో రివిజన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. తాజాగా శనివారం రోజు ఢిల్లీ సెషన్స్ కోర్టు దీనిపై వాదనలు ఆలకించింది. ఈసందర్భంగా సోనియాగాంధీ తరఫున అడ్వకేట్లు తరణ్నుమ్ చీమా, కన్నికా సింగ్, ఆకాశ్ సింగ్‌లు కోర్టుకు అఫిడవిట్‌ను సమర్పించారు. సోనియా భారత పౌరసత్వాన్ని పొందడానికి మూడేళ్లు ముందే (1980లోనే), ఓటర్ల జాబితాలో ఆమె పేరును చేర్చారనే ఆరోపణ కేవలం రాజకీయ దురుద్దేశంతో చేసిందేనని వారు స్పష్టం చేశారు. అదొక నిరాధారమైన, పనికిమాలిన, చట్టాన్ని దుర్వినియోగం చేసే అభియోగమని సోనియా తరఫు న్యాయవాదులు ఢిల్లీ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ విశాల్ గోగ్నేకు తెలిపారు. వికాస్ త్రిపాఠి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కోరారు. దీనిపై తదుపరి విచారణను ఫిబ్రవరి 21వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. 1968లో రాజీవ్ గాంధీతో



సోనియాగాంధీకి పెళ్లి జరిగింది. 1983 ఏప్రిల్ 30న ఆమెకు భారత పౌరసత్వం లభించింది.

**పౌరసత్వంపై కోర్టుల విచారణ రాజ్యాంగ విరుద్ధం**

"వికాస్ త్రిపాఠి దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను గతంలో ఢిల్లీ మెజిస్ట్రీరియల్ కోర్టు తప్పుపట్టింది. పౌరసత్వంతో ముడిపడిన వ్యవహారాలన్నీ కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి వస్తాయని ఆ కోర్టు వ్యాఖ్యానించింది. ఓటరు జాబితాకు సంబంధించిన అంశంపై ఎన్నికల సంఘానికే ప్రత్యేక హక్కు ఉంటుంది. దీనిపై ఐపీసీ/బీఎన్ఎస్‌లోని సెక్షన్ల ముసుగులో వికాస్ త్రిపాఠి లాంటి వ్యక్తులు దాఖలు చేసే ప్రైవేటు పిటిషన్లను క్రిమినల్ కోర్టులు పర్యవేక్షించడం సరికాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 329లో ఉన్న అధికారాల వికేంద్రీకరణ సూత్రానికి ఇది పూర్తి విరుద్ధం. ఎన్నికల ప్రక్రియలోకి న్యాయస్థానాల జోక్యాన్ని ఆర్టికల్ 329 నిలువరిస్తుంది" అని సోనియాగాంధీ తరఫు న్యాయవాదులు ఢిల్లీ సెషన్స్ కోర్టులో వాదన వినిపించారు.

**పాతికేళ్ల కిందటి ఆరోపణనే వికాస్ రీసైకిల్ చేశారు"**

"ఎప్పుడో 25 ఏళ్ల క్రితం సోనియాగాంధీపై చేసిన పాత ఆరోపణ ఇది. రాజకీయ దురుద్దేశంతో దాన్నే ఇప్పుడు మళ్లీ రీసైకిల్ చేసి, వికాస్ త్రిపాఠి ఈ పిటిషన్ వేశారు. ఆరోపణను బలపర్చే ఆధారాలను కోర్టుకు వికాస్ త్రిపాఠి అందించలేకపోయారు. సోనియాగాంధీ దరఖాస్తు చేయడం వల్లే 1980లో ఆమె పేరును ఓటరు జాబితాలో చేర్చారనే ఆరోపణను వికాస్ చేశారు. కానీ 1980లో ఏ తేదీన ఓటు కోసం సోనియాగాంధీ అప్లై చేశారు ? ఆ దరఖాస్తులో ఉన్న సమాచారం ఏమిటి ? అనే వివరాలను వికాస్ చెప్పలేకపోతున్నారు. ఆ ఆధారాలతో కూడిన డాక్యుమెంట్లను వికాస్ ఇప్పటిదాకా తన ఫిర్యాదుకు జతపర్చలేదు. కనీసం ఆ ఆధారాలను పొందే ప్రయత్నం చేస్తున్నాను అని కూడా వికాస్ చెప్పడం లేదు. ఫామ్ 6తో అప్లై చేసి, 1980లో సోనియాగాంధీ ఓటుహక్కును పొందారు అనేలా తప్పుదోవ పట్టించే వాదనను వికాస్ వినిపిస్తున్నారు. దీంతో ఊహాత్మకంగా, రాజకీయ దురుద్దేశంతో, ఆధారాలు లేకుండానే ఈ ఆరోపణను వికాస్ చేశారని తేటతెల్లం అవుతోంది" అని సోనియాగాంధీ తరఫు న్యాయవాదులు ఢిల్లీ సెషన్స్ కోర్టుకు తెలిపారు.

**40 ఏళ్ల కిందటి ఆధారాలు తేవడం అసాధ్యం**

"సోనియాగాంధీకి భారత పౌరసత్వం వచ్చి దాదాపు 40 ఏళు గడిచిపోయాయి. ఇంత పెద్ద గ్యాప్ తర్వాత, 40 ఏళ్ల కిందటి ఓట్ల రికార్డును సేకరించి, ఆధారాలను సమర్పించడం అనేది ఎవరికీ సాధ్యమయ్యే విషయం కాదు. అందుకే ఇది చెల్లుబాటు కాని అభియోగం. దీన్ని కోర్టు ఉపేక్షించకూడదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 అనేది జీవిత భద్రత, వ్యక్తిగత స్వేచ్ఛ గురించి చెబుతుంది. ఈ తరహా పిటిషన్లు ఆర్టికల్ 21 స్ఫూర్తికి భంగం కలిగిస్తాయి. కాబట్టి దీన్ని కోర్టు తిరస్కరించాలి" అని న్యాయస్థానాన్ని సోనియాగాంధీ తరఫు న్యాయవాదులు కోరారు.

# 'న్యాయం కోరిన పప్పు యాదవ్ అరెస్ట్ రాజకీయ ప్రతీకారమే'

బిహార్‌లోని పట్నాలో నీట్ పరీక్షకు సిద్ధమవుతున్న ఓ విద్యార్థిని అనుమానాస్పద మృతి వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపుతోంది. ఆ కేసులో న్యాయం కోరుతూ స్వరం వినిపించిన పూర్ణియా ఎంపీ పప్పు యాదవ్ అరెస్టు కావడం రాజకీయ ప్రతీకార చర్యేనని లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన వారిని భయపెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో స్పందిస్తూ, "కుమార్తెకు న్యాయం చేయాలని గళమెత్తిన ఎంపీ పప్పు యాదవ్‌ను అరెస్ట్ చేయడం పూర్తిగా రాజకీయ కక్షసాధింపు. బాధ్యత కోరే ప్రతి స్వరాన్ని అణిచివేయాలనే ప్రయత్నం ఇది. ఇది రాజకీయ విషయం కాదు. బిహార్ కుమార్తెల గౌరవం, భద్రతకు సంబంధించిన ప్రశ్న" అని పేర్కొన్నారు. "బాధిత కుటుంబం న్యాయం కోరగానే బీజేపీ- ఎన్డీఏ ప్రభుత్వం పాత పద్ధతినే అనుసరిస్తోంది. కేసును మళ్లించటం, కుటుంబాన్ని వేధించడం, నిందితులను రక్షించడం. ఇదే వారి విధానం. ఈ ఘటన వ్యవస్థలోని లోపాలను మళ్లీ బయటపెట్టింది" అని రాహుల్ విమర్శించారు. మహిళలపై నేరాలు పెరుగుతున్నా ప్రభుత్వం కళ్లు మూసుకుని కూర్చోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకా గాంధీ కూడా ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. "నీట్ విద్యార్థినిపై అత్యాచారం, హత్య కేసు షాక్‌కు గురిచేసింది. ఎఫ్ఐఆర్ నుంచి దర్యాప్తు, చర్యల వరకు అన్నీ అనుమానాస్పదంగా మారాయి. ఎవరిని కాపాడటానికి ఇది చేస్తున్నారో చెప్పాలి" అని ప్రశ్నించారు. హత్రాస్, ఉన్నావ్, అంకిత భండారి ఘటనల మాదిరిగానే ఇక్కడ కూడా బాధితులకు న్యాయం కాకుండా నిందితుల పక్షాన ప్రభుత్వం నిలుస్తోందని ఆరోపించారు. పట్నాలోని ఓ బాలికల హాస్టల్‌లో నివసిస్తూ నీట్ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థిని గత నెలలో అపస్మారక స్థితిలో కనిపించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోమాలోకి వెళ్లి జనవరి 11న మృతి చెందింది. ఆమెపై లైంగిక దాడి జరిగిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. అయితే వైద్యులు లైంగిక లేదా దాడి ఆనవాళ్లు నిర్ధరించలేదని పోలీసులు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో పారదర్శకత లేదని బాధిత కుటుంబం సందేహాలు వ్యక్తం చేయడంతో బిహార్ ప్రభుత్వం సీబీఐ దర్యాప్తును సిఫారసు చేసింది. ఇదిలా ఉండగా, స్వతంత్ర ఎంపీ పప్పు యాదవ్‌ను పట్నా పోలీసులు శుక్రవారం రాత్రి అరెస్టు చేశారు.

## మలేసియా ప్రధాని అన్వర్, నేను ఎప్పటి నుంచో స్నేహితులం




మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, తాను ఎప్పటి నుంచో స్నేహితులమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఆయన ప్రధాని కాకముందు నుంచే తనకు పరిచయం ఉందని అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మలేసియా చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి కమ్యూనిటీ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీం, మోదీ ఇద్దరూ ఒకే కారులో కలిసి కమ్యూనిటీ ప్రోగ్రామ్ వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, భారత సంతతి సమాజం ఉన్న రెండో అతిపెద్ద దేశం మలేసియా అన్నారు. రోటీ కనై – మలబార్ పరోటా, కొబ్బరి, సుగంధ ద్రవ్యాలు వంటి పదార్థాలు కొచ్చిలో ఉన్నా, కౌలాలంపూర్‌లో ఉన్నా వీటి రుచులు ఇరు దేశాల ప్రజలకు సుపరిచితమే అన్నారు. మలేషియా ప్రధాని మంచి సింగర్ అని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఇటీవల ఆయన పాడిన ఒక భారతీయ పాట వీడియో వైరల్ అయిందని గుర్తు చేశారు. 2026లో తన తొలి విదేశీ పర్యటన ఇదేనని ఆయన గుర్తు చేశారు. అందరూ సంక్రాంతి పండుగ చేసుకుని ఉంటారని స్థానిక దక్షిణ భారత సంతతి ప్రజలను ఉద్దేశించి అన్నారు. తమిళ సంతతికి చెందిన వారు ఇక్కడ దశాబ్దాలుగా ఉంటున్నారని, వివిధ రంగాల్లో వారు సేవ చేస్తున్నారని కితాబిచ్చారు. భారతదేశ ప్రస్తుత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు ఎస్ జైశంకర్, నిర్మలా సీతారామన్, ఎల్ మురుగన్ తమిళనాడుకు చెందినవారేనని తెలిపారు.

## 'రైతే ఎప్పటికీ రారాజు'



**న్యూఢిల్లీ:** భారత్–అమెరికా మధ్య కుదిరిన తాజా మధ్యంతర వాణిజ్య ఒప్పందం మన దేశీయ వ్యవసాయ రంగానికి ఒక గొప్ప ఊరటను అందించింది. ఈ ఒప్పందంలో అమెరికా.. భారతీయ ఉత్పత్తులపై విధిస్తున్న దిగుమతి సుంకాలను గతంలో ఉన్న 50 శాతం నుండి ఏకంగా 18 శాతానికి తగ్గించింది. దీనివల్ల అంతర్జాతీయ మార్కెట్లో భారతీయ వస్తువుల ధరలు తగ్గి, మన ఎగుమతిదారులకు భారీగా ఆర్డర్లు వచ్చే అవకాశం ఏర్పడింది. ఈ భారీ రాయితీలను పొందుతూనే, భారతదేశం అత్యంత కీలకమైన వ్యవసాయ రంగం దెబ్బతినకుండా జాగ్రత్తపడింది. అమెరికా నుంచి ఒత్తిడి ఉన్నప్పటికీ భారత్ తన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాల్లో ఎటువంటి దిగుమతి రాయితీలను ప్రకటించలేదు. ముఖ్యంగా వరి, గోధుమలు, పాలు, పౌల్ట్రీ, ఇథనాల్ తదితర ఉత్పత్తులపై పన్నులను తగ్గించకుండా రక్షణ కల్పించింది. అమెరికాలో వ్యవసాయం భారీ సబ్సిడీలతో నడుస్తుండటంతో, అక్కడి నుండి తక్కువ ధరకే ఉత్పత్తులు భారత్‌కు వస్తే.. మన చిన్న , ఉపాంత రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ ముప్పును ముందుగానే గుర్తించిన కేంద్రం సుమారు 70 కోట్ల మందికి ఆధారమైన వ్యవసాయ రంగాన్ని విదేశీ కార్పొరేట్ దిగ్గజాల నుండి కాపాడగలిగింది. భారతదేశం ప్రస్తుతం 51 బిలియన్ డాలర్ల(4.62 లక్షల కోట్లు) విలువైన వ్యవసాయ ఎగుమతులను కలిగివుంది. ఈ కొత్త ఒప్పందంతో రానున్న నాలుగేళ్లలో ఈ ఎగుమతులను 100 బిలియన్ డాలర్లకు చేర్చాలనేది ప్రభుత్వ లక్ష్యం. భారతదేశంలోని సుగంధ ద్రవ్యాలు, బియ్యం, టీ, కాఫీ, పండ్లు ప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తింపు పొందేందుకు ఈ టారిఫ్ తగ్గింపు రైతులకు ఒక వరంగా మారనుంది. దేశంలోని రైతుల జీవనోపాధికి ఎటువంటి ముప్పు కలుగకుండా.. అమెరికాతో ఈ ఒప్పందాన్ని కుదరుర్చుకోవడం భారత్ సాధించిన చారిత్రక విజయమని విశ్లేషకులు అంటున్నారు.

## రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా గడువు



దాదాపు నాలుగు సంవత్సరాలుగా జరుగుతోన్న యుద్ధం ముగింపునకు ఒప్పందం కుదుర్చుకోవడానికి ఉక్రెయిన్, రష్యా దేశాలకు జూన్ నెలాఖరు వరకు అమెరికా గడువు ఇచ్చిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. అమెరికా విధించిన గడువులోగా లక్ష్యం నెరవేరకపోతే దానిని సాధించేందుకు ట్రంప్ యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. "ఈ వేసవి ప్రారంభం నాటికి యుద్ధాన్ని ముగించాలని అమెరికన్లు సూచించారు. జూన్ నాటికి అన్ని వ్యవహారాలను కొలిక్కి తీసుకురావాలని చెప్పారు. యుద్ధానికి తెరదించేందుకు అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కచ్చితమైన షెడ్యూల్ కావాలని అమెరికన్లు అడిగారు. దీని ప్రకారం వారు ఇరు దేశాలపై ఒత్తిడి తీసుకు వచ్చే అవకాశం ఉంది" అని జెలెన్‌స్కీ కీలక ప్రకటన చేశారు. రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య దాదాపు నాలుగేళ్లుగా యుద్ధం జరుగుతోంది. యుద్ధాన్ని ఆపేందుకు అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. రష్యా, ఉక్రెయిన్ దేశాల ప్రతినిధులు ఇప్పటికే రెండుసార్లు చర్చలు జరిపారు. అబుదాబీ వేదికగా జరిగిన రెండో విడత చర్చల్లో అమెరికా ప్రతినిధులు కూడా పాల్గొన్నారు. మూడో విడత చర్చలు అమెరికాలో నిర్వహించేందుకు ట్రంప్ ప్రభుత్వం ముందుకు వచ్చింది.

## సిద్ధి వినాయకుడి దర్శనంలో టీమిండియా

**ముంబై :** ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ టైటిల్‌ను నిలబెట్టుకునేందుకు సిద్ధమవుతున్న టీమిండియా, శుభారంభం కోసం దైవాన్ని ప్రార్థించింది. భారత క్రికెటర్లు కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, మరికొందరు సహాయక సిబ్బందితో కలిసి ముంబైలోని ప్రఖ్యాత శ్రీ సిద్ధివినాయక గణపతి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.టోర్నమెంట్‌లో విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ వారు గణనాథుడి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ రోజు యూఎస్ఏతో జరగనున్న తమ తొలి మ్యాచ్‌కు ముందు వారు ఈ ఆలయ దర్శనం చేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. పెద్ద టోర్నీలకు ముందు దైవ దర్శనం చేసుకోవడం భారత క్రికెటర్లకు ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం.టీమిండియా స్పిన్ దళంలో కీలకమైన కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి ఆలయంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కీలకమైన మ్యాచ్‌లకు ముందు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత కోసం వారు దైవాన్ని ఆశ్రయించారు. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు, ఈ ప్రార్థనలు తమకు సానుకూల ఫలితాలు ఇస్తాయని ఆశిస్తోంది. టైటిల్ నిలబెట్టుకునే ప్రయాణంలో యూఎస్ఏపై విజయంతో శుభారంభం చేయాలని పట్టుదలగా ఉంది.

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మున్సిపల్ ఎన్నికల్లో బొందపెట్టాలి

**కాంగ్రెస్ హామీలతో మరోసారి మోసపోవొద్దు :**
**అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ఓడించాలి..**
**బీఆర్ఎస్ పార్టీతోనే మున్సిపాలిటీల అభివృద్ధి..**
**కాంగ్రెస్ కు బుద్ది చెప్పే రోజులు దగ్గర పడ్డాయి..**
**మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** బీఆర్ఎస్ ప్రభుత్వ నాయకత్వంలోనే చేవెళ్ల మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.తెలంగాణ ప్రజలు కేసీఆర్ వైపే చూస్తున్నారని,రాబోయే రోజుల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆదేశాలతో చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మున్సిపాలిటీ మల్కారం పరిధిలోని 04,11వ వార్డులలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,తో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో పాటు అభ్యర్థులు పావని శివారెడ్డిలకు మద్దతుగా ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ప్రజలు అడుగడుగునా,కేసీఆర్ ను గుర్తుకు చేసుకుంటూ,ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హామీల విషయాన్నీ ప్రస్థావిస్తూ వృద్దులు మహిళలు రైతులు అడుగడుగునా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారన్నారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రజానికానికి హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మున్సిపల్ ఎన్నికల్లో బొందపెట్టాలని ఎస్.వెంకటేష్ పిలుపునిచ్చారు.గత రెండున్నర సంవత్సరాల్లో మున్సిపాలిటీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు.రాజకీయ వ్యతిరేకతలు బీఆర్ఎస్ పార్టీపై ఉండవచ్చు కానీ ప్రజలపై పొరపాటు చేయరాదు అని చెప్పారు. చేవెళ్ల అభివృద్ధికి బిజెపి ఎంపీ నుంచి ప్రజలు ఆశించినప్పటికీ,విమర్శలకే పరిమితం కావడంపై ఆవేదన వ్యక్తం చేశారు.విమర్శలతో మాత్రమే ప్రజల సమస్యలు పరిష్కరించలేవని అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీని బీఆర్ఎస్ కౌన్సిలర్లకు అప్పగిస్తే,నిధులు తెచ్చి అభివృద్ధి చేయడమే వారి బాధ్యత అని తెలిపారు.ప్రజల ఆశీర్వాదంతో అన్ని మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించి జండా ఎగరవేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మేయర్ ప్రేమ్ గౌడ్,రాము యాదవ్,గుమ్మడి కుమార్,కొంపల్లి జగదీష్,గంజి రాజు,ప్రదీప్ చిన్న,రిషి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో పడకండి

-మొదటిపేజీ తరువాయి

గడగడలాడించి, మన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్ అని, ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పడావు పడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి ఆయనేనని కొనియాడారు. కేసీఆర్ గారు ఎప్పుడూ బిరుదుల కోసం, సన్మానాల కోసం పాకులాడలేదని, తెలంగాణ ప్రజల శ్రేయస్సు మరియు సంక్షేమమే ఆయనకు నిజమైన సత్కారమని కేటీఆర్ స్పష్టం చేశారు. నేడు అధికార గర్వంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్ గారి వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద జరుగుతున్న దాడి కాదని, తెలంగాణ ఉద్యమ చరిత్ర మీద జరుగుతున్న దాడి అని ఆయన అభివర్ణించారు.

రేవంత్ రెడ్డి పన్నుతున్న 'తిట్ల ట్రాప్'లో పార్టీ శ్రేణులు ఎవరూ పడకూడదని ఆయన హెచ్చరించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది.. వార్డుల్లోని మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజీ మరియు ఇంటింటికీ అందాల్సిన పథకాల మీదనే కానీ, రేవంత్ రెడ్డి తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నారని దుయ్యబట్టారు.

ప్రజల కన్నీటిని తుడిచే దిశగా మన పోరాటం సాగాలని, అబద్ధపు ఆరు గ్యారంటీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎరువుల కోసం క్యూ లైన్లలో రైతులు పడుతున్న పాట్లు, రైతు భరోసా అందక ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల కోరల్లో చిక్కుకున్న అన్నదాతల కష్టాల గురించి గొంతెత్తాలని సూచించారు. అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక చదువులు ఆగిపోతున్న బిడ్డల వేదనకు, గురుకులాల్లో విషాహారం తిని అల్లాడి పోతున్న పసి ప్రాణాలకు రేవంత్ రెడ్డే బాధ్యత వహించాలని, ఆయనను గల్లా పట్టి అడగాలని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కోసం ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న వృద్ధులు, డీఏలు మరియు పీఆర్సీ లేక నలిగిపోతున్న ప్రభుత్వ ఉద్యోగుల పక్షాన నిలబడాలని కేటీఆర్ కోరారు. సింగరేణి బొగ్గు స్కామ్, విద్యుత్ కుంభకోణాల వెనుక ఉన్న అసలు దొంగలెవరో ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని, మన నీటి వాటాను పక్క రాష్ట్రాలకు ధారాదత్తం చేస్తున్న రేవంత్ రెడ్డి 'కోవర్టు' ద్రోహాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

ప్రజల తీర్పే కేసీఆర్ గారికి ఇచ్చే అసలైన గౌరవమని, పదేళ్ల ఉజ్వల ప్రగతి తర్వాత ఈ రెండేళ్లలో తెలంగాణ అనుభవిస్తున్న ఈ దుర్గతికి కారణాలను ప్రజల ముందుకు బలంగా తీసుకెళ్లాలని ఆయన కోరారు.

చివరగా, తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ ఒక ధ్రువతార అని, ఆయన కీర్తి నిరంతరం వెలుగులీనుతూనే ఉంటుందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణకు ఇది ఒక గ్రహణ కాలమని, రేవంత్ అనే రాహువు నుండి రాష్ట్రాన్ని రక్షించుకో వాల్సిన బాధ్యత ప్రతి బిడ్డపై ఉందని గుర్తుచేశారు.రేవంత్ రెడ్డి అసమర్థ పాలనపై మున్సిపల్ ఎన్నికల్లో ప్రశ్నలను పిడుగుల్లా కురిపించాలని, ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందామని ఆయన పిలుపునిచ్చారు.





### కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు..

కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు.. మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు దండుపాళ్యం బ్యాచ్.. స్టువర్టుపురం దొంగలని ఎద్దేవా చేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా కొయ్యగుట్టలో అమరవీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మోసాలను ఎండగట్టారు.న్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని.. వాటిలో ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తులం బంగారం లేదు.. స్కూటీలు లేవు.. ఆరు గ్యారెంటీలు లేవని విమర్శించారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్ చెప్పిన నాలుగు వేల పెన్షన్ ఎవరికైనా వస్తుందా అని ప్రశ్నించారు. ఫ్రీ బస్సు పేరుతో రేవంత్ రెడ్డి మహిళలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదు అని అన్నారు. మోదీ, రేవంత్ రెడ్డి ఇద్దరూ తోడు దొంగలని ఆరోపించారు. రేవంత్, ప్రధాని మోదీ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌నే గెలిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి ఏనాటికైనా బీజేపీ మనిషే, ఆయన కప్పుకున్న ముసుగు తొలగించి చూడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలను కోరారు. రేవంత్ ఏనాటికీ కాంగ్రెస్ మనిషి కాలేడని, ఆయన ముందు నుంచి బీజేపీ మనిషి అని, రేవంత్ ముమ్మాటికి బడే భాయ్ తమ్ముడు అని కేటీఆర్ అన్నారు. అందుకే రాష్ట్రంలోని మైనారిటీలు, మత రాజకీయాలను వ్యతిరేకించే ప్రతి ఒక్కరూ రేవంత్ రెడ్డి కప్పుకున్న బీజేపీ ముసుగును తొలగించి చూడాలని, ఆయన లోపల ఉన్న బీజేపీ నాయకుడిని గుర్తించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్నాం కాబట్టి మున్సిపల్ ఎన్నికల్లో మాకు ఓటు వేయాలని కాంగ్రెస్ చెప్తున్న వాదన అర్థరహితమన్నారు. అధికారంలో ఉండి గత రెండు సంవత్సరాల్లో ఏం చేశారో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాలన్నారు. ఒకవేళ రానున్న రెండు సంవత్సరాల పాటు అధికారంలో ఉంటే.. ఆ తరువాత మా ప్రభుత్వం వస్తుందని, అప్పుడు ఖచ్చితంగా పట్టణాలను కాంగ్రెస్ కంటే గొప్పగా గతంలో మాదిరి అభివృద్ధి చేస్తామని కేటీఆర్ అన్నారు. మైనారిటీలకు, బీసీలకు భారీ ఎత్తున బడ్జెట్ ఇస్తామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఖచ్చితంగా ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలైతే కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలు పొందిన వాళ్లు మాత్రమే ఆ పార్టీకి ఓటు వేయాలని, మిగిలిన వాళ్లు ఆ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రూ. 4000 పెన్షన్, రూ. 2500 రూపాయలు మహిళలకు, మరోవైపు విద్యా భరోసా కార్డు గానీ, రైతు భరోసా గానీ, కళ్యాణ లక్ష్మి, తులం బంగారం వచ్చిన వాళ్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. కానీ ఇవేవీ ఇవ్వకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీలోకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు పోయారో బాన్సువాడ ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# 'వాట్సాప్ మీ-సేవ' విధానానికి మంచి స్పందన

**హైదరాబాద్ :** తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన 'వాట్సాప్ మీ-సేవ' విధానానికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు చేర్చే లక్ష్యంతో తీసుకొచ్చిన ఈ డిజిటల్ సేవలకు విశేష ఆదరణ లభిస్తోందని, ఇప్పటికే 3.25 లక్షల మందికి పైగా పౌరులు దీని ద్వారా లబ్ధి పొందారని ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటివరకు మొత్తం 4.5 లక్షల మంది ఈ సేవ కోసం తమ నంబర్లను నమోదు చేసుకున్నారుప్రభుత్వ కార్యాలయాలు, మీ-సేవ కేంద్రాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, పౌరులు తమ అరచేతిలోని ఫోన్తోనే సేవలు పొందేలా ఈ విధానాన్ని రూపొందించారు. గతేడాది నవంబర్ 18న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ సేవలను ప్రారంభించారు. పౌరులు 8096958096 అనే వాట్సాప్ నంబర్కు 'ఊతి' అని సందేశం పంపడం ద్వారా 10కి పైగా ప్రభుత్వ శాఖలకు చెందిన 581 రకాల సేవలను 24 గంటలూ పొందవచ్చు.ఈ సేవలను వినియోగించుకుంటున్న వారిలో అత్యధికులు కులం, ఆదాయం, జనన, మరణ ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. దరఖాస్తుల స్టేటస్ తెలుసుకోవడం, సర్టిఫికెట్లను నేరుగా డౌన్లోడ్ చేసుకోవడం వంటివి కూడా దీని ద్వారా సాధ్యమవుతున్నాయిప్రభుత్వ సేవలతో పాటు రాష్ట్రంలోని 31 ప్రముఖ దేవాలయాలకు సంబంధించిన సేవలను కూడా ఈ వాట్సాప్ నంబర్తో అనుసంధానించారు. దర్శనం టికెట్లు, వసతి గదుల బుకింగ్ వంటివి కూడా దీని ద్వారానే చేసుకునే సౌలభ్యం కల్పించారు.

## నగరపాలక సంస్థలుగా మల్కాజిగిరి, సైబరాబాద్

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసి జీహెచ్ఎంసీని ఏర్పాటు చేసినప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మొట్టమొదటి కమిషనర్, స్పెషల్ ఆఫీసర్‌గా సి.వి.ఎస్.కె.శర్మ నియామకం అయ్యారు. ఆయన 2007 ఏప్రిల్ 16వ తేదీ నుంచి 2008 సెప్టెంబరు 4వ తేదీ వరకు పని చేశారు.

**జనాభా 1.34 కోట్లు**

పాత జీహెచ్ఎంసీలో రమారమి కోటి మంది జనాభా ఉండేది. ప్రస్తుత జీహెచ్ఎంసీ పరిధిలో 1.34కోట్ల మంది జనాభా ఉంది. అప్పుడు 150 డివిజన్లు ఉండగా డివిజన్ల పునర్విభజనలో భాగంగా అవి 253కు పెరిగాయి. పాత నగరంలో జనాభా అధికంగా ఉన్నందువల్ల డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయినట్లుగా అధికారులు వివరిస్తున్నారు. గ్రేటర్ పరిధిలో విలీనమైన 27 పట్టణ స్థానిక సంస్థల పరిధిలో జనాభా అంతంతమాత్రమే. పాత గ్రేటర్ హైదరాబాద్‌తో పోలిస్తే ఆయా స్థానిక సంస్థలు రెట్టింపు విస్తీర్ణంలో ఉన్నాయి. జనాభా మాత్రం 30లక్షలే. వాటి పరిధిలో 47 డివిజన్లు ఏర్పాటయ్యాయి. గతేడాది డిసెంబరు 3వ తేదీన జీహెచ్ఎంసీ 12 జోన్లు, 60 సర్కిళ్లు, 300 డివిజన్లతో అతిపెద్ద నగరపాలక సంస్థగా ఆవిర్భవించింది. ప్రస్తుత జీహెచ్ఎంసీని 70లక్షల జనాభాతో కూడిన 6 జోన్లకు పరిమితం చేసి సగటున 35 లక్షల జనాభా ఉండేవిధంగా మల్కాజిగిరి, సైబరాబాద్ కార్పొరేషన్లను 3 జోన్ల చొప్పున ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం.

**జీహెచ్ఎంసీ కార్పొరేషన్**

శంషాబాద్, రాజేంద్రనగర్, చార్మినార్, ఖైరతాబాద్, గోల్కొండ, సికింద్రాబాద్
మల్కాజిగిరి కార్పొరేషన్ (ఎంఎంసీ) : మల్కాజిగిరి, ఎల్బీనగర్, ఉప్పల్
సైబరాబాద్ కార్పొరేషన్ (సీఎంసీ) : కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్

హైదరాబాద్ నగర అభివృద్ధే లక్ష్యంగా : రాజధాని హైదరాబాద్ నగర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిన విషయం విదితమే. దీనిలో భాగంగానే బాహ్యవలయ రహదారి(ఓఆర్ఆర్) పరిధిలో ఉన్న 27 పురపాలికలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసింది. దాంతో ఓ దశలో జీహెచ్ఎంసీ దేశంలోనే అతిపెద్ద మున్సిపల్ కార్పొరేషన్ కానుందనే ప్రచారం జరిగింది. కానీ, పరిపాలనా సౌలభ్యం కోసం దీన్ని మూడు కార్పొరేషన్లుగా విభజించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పరిపాలన సజావుగా సాగేందుకు హైదరాబాద్ పరిధిలో పోలీసు, పురపాలక శాఖల సరిహద్దులు ఒకేవిధంగా ఉండేలా చూడాలని తెలంగాణ ప్రభుత్వం యోచిస్తోంది. ఇటీవలే రాజధాని పరిధిలోని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లను పునర్ వ్యవస్థీకరించింది. హైదరాబాద్ పరిధిని పెంచడంతో పాటు రాచకొండను మల్కాజిగిరిగా మార్చనున్నట్లుగా సమాచారం.

## క్యాష్ పట్టు... ఓటు పట్టు

-మొదటిపేజీ తరువాయి

బయటపడుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో మొత్తం 20 వార్డులుంటాయి. ఈ మున్సిపాలిటీలో మూడు చోట్ల పోటీ రసవత్తరంగా సాగుతుంది. ఇక్కడ అభ్యర్థులు ఖర్చుకు ఏమాత్రం వెనుకాడటం లేదు. ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఓ వార్డులో కండువా కప్పుకొని యువకులు ప్రచారం చేస్తే ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పును స్పాట్ పేమెంట్ ఇస్తున్నాడు ఓ ప్రధాన పార్టీ అభ్యర్థి. ప్రత్యర్థి కూడా ఏమాత్రం వెనక్కి తగ్గటం లేదు. అంతే పెద్దమొత్తంలో నగదు ఇస్తానని ఆశచూపుతున్నాడు. దీంతో ఉదయం ఒక పార్టీలో ఉంటే.. సాయంత్రానికి మరోక పార్టీలో చేరిపోతున్నారు సదరు యువకులు. అటు ఇటు పార్టీలు మారుతున్నారు. మరో రెండు వార్డుల్లోనూ పార్టీ కండువాలను కప్పుకొంటే రూ.10వేల వరకు ఇస్తున్నారు. భలే మంచి బేరం దొరికిందంటూ యువకులు సొమ్ము చేసుకుంటున్నారు.

ఇక మున్సిపల్ ఎన్నికల్లో పెద్ద సంఖ్యలో శ్రీమంతులు పోటీలో నిలిచారు. స్థిరాస్తి, మైనింగ్, కాంట్రాక్టర్లు, మద్యం వ్యాపారాల్లో ఉన్నవారు పోటీకి సై అంటున్నారు. గతంలో ప్రజా జీవితంలో ఉన్నవారు, రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్న ఫ్యామిలీల నుంచే పోటీ చేసేవారు. ప్రస్తుతం రూటు మారింది. ఎన్నికలంటే ఖర్చుతో కూడిన వ్యవహారం. దీంతో బాగా డబ్బున్న వారు ఎన్నికల్లో పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. దీంతో సమాజం పట్ల అవగాహన, సేవాభావం కలిగిన వారు డబ్బులేనిదే రాజకీయం చేయలేమని పోటీకి వెనకడుగు వేస్తున్నారు. ఈ డబ్బు రాజకీయాలు మన వల్ల కాదని ఎన్నికల బరి నుంచి తప్పుకుంటున్నారు.రాష్ట్రంలో ఫిబ్రవరి 11న ఎన్నికలు జరగనుండగా.. ఫిబ్రవరి 13న కౌంటింగ్ జరగనుంది. ఫిబ్రవరి 16న మేయర్లు, డిప్యూటీ మేయర్లు, ఛైర్‌పర్సన్లు, వైస్‌పర్సన్లు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల్లో 2,996 వార్డులకు 12,944 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు.

## బీజేపీతో బీఆర్ఎస్ కలిసిపోయింది

-మొదటిపేజీ తరువాయి

ప్రణాళికలు పూర్తి చేస్తామని, కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయ్యిందని, కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టి ప్రజాధనం వృథా చేశారని, గోదావరి జలాల ముసుగులో వేల కోట్లు కొల్లగొట్టి ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని విమర్శించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవేళ్లను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. "తెలంగాణ ఉద్యమనాయకుడని చెప్పుకునే కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారు. కేసీఆర్ మనోడు కాదు. పరాయి వాడు. పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారు. రోజమ్మ చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టేందుకు ప్రణాళికలు పూర్తి చేస్తాం. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయ్యింది. కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్లను సస్యశ్యామలం చేస్తాం."- రేవంత్ రెడ్డి, సీఎం

**మోదీని చూసి ఓటేస్తే?**

అప్పులున్నా ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన కొనసాగిస్తున్నామని, రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, బీజేపీ ప్రయత్నించలేదని, ప్రధాని మోదీని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని, పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలని ఎద్దేవా చేశారు. మోదీని చూసి ఓటేస్తే, గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే, మోదీని అడగలేము కదా అని ప్రశ్నించారు.

**ఆ 2 పార్టీల మధ్య చీకటి ఒప్పందం**

బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారని, కాంగ్రెస్‌తో పోరాడటం మా వల్ల కాదని, బీజేపీతో బీఆర్ఎస్ కలిసిపోయిందని, కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్ నేతలు అడగకుండానే ఓటేసేవారని అన్నారు. సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, బీజేపీ నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదని హితవు పలికారు.

**కృష్ణానదిలో తేలేవాళ్లు**

కేసీఆర్ దళితులను మోసం చేస్తే దళితుడైన గడ్డం ప్రసాద్ ప్రస్తుతం స్పీకర్‌గా ఉన్నారని, దళిత వ్యక్తిని సీఎం చేస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశారని సీఎం తెలిపారు. తాండూర్‌కు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఇస్తామని, పరిగి, వికారాబాద్ మున్సిపాల్టీలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. మూసీని ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. మూసీ సమీపంలోని ఇళ్లలో బీజేపీ నేతలు ఒకరోజు నిద్రపోయారని, వరదలు వచ్చినప్పుడు మూసీ సమీపంలోని ఇళ్లకు వెళ్లాలని బీజేపీ నేతలను కోరానని, వరదలు వచ్చినప్పుడు బీజేపీ నేతలు వెళ్లి ఉంటే మూసీలో కొట్టుకుపోయి కృష్ణానదిలో తేలేవాళ్లని అన్నారు. 70 వేల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేపట్టి నిరుద్యోగ సమస్యను తొలగించామని పేర్కొన్నారు.

**ఎవరెవరు అడ్డొస్తారో చూద్దాం**

కేసీఆర్, అతని బంధువులందరికీ పదవులు ఉండాలి కాని నిరుద్యోగ పిల్లలకు ఉద్యోగాలు వద్దా అని ప్రశ్నించారు. రాసిపెట్టుకో కేసీఆర్, కిషన్‌రావు ఇంకోసారి కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని, ఇప్పటి నుంచి 8 ఏళ్ల వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, కాంగ్రెస్ హయాంలో దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఏం కుట్రలు చేస్తారో చేయండని, ఎవరెవరు అడ్డొస్తారో చూద్దామని అన్నారు.

# ప్రజా సమస్యలపై పోరాటాలు చేసే సీపీఎం అభ్యర్థిని గెలిపించాలి

**సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య**





**ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఎం అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య కోరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం 12వ వార్డు.సీపీఎం పార్టీ నుండి 12వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్న కామ్రేడ్ బోడసామిల్ కు మద్దతుగా ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా పగడాల యాదయ్య మాట్లాడుతూ...సిపిఎం పార్టీ నిరంతర ప్రజల సమస్యలపై అలుపెరగని రాజీలేని పోరాటం చేస్తుందని ఆయన గుర్తు చేశారు.ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అభివృద్ధి కావాలంటే నిరంతరం ప్రజల కోసం పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గతంలో అనేక పోరాటాలు చేశామని గుర్తు చేశారు.ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి అనేక హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత ఓటు వేసిన వారికి ముఖం కూడా చూపించకుండా తమ స్వలాభాల కోసం వ్యాపారాలు,కబ్జాలు,సెటిల్మెంట్ ల కోసం తిరిగే నాయకులకు ఓటు వేయవద్దని కోరారు. ప్రజల కోసం కొట్లాడుతూ తప్పుడు కేసులు మీదేసుకొని లాఠీ దెబ్బలు తిని జైలుకెళ్ళి తిరిగి మళ్లీ ప్రజల కోసం కొట్లాడుతున్న సీపీఎం అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.సిపిఎం పార్టీ బలపరిచిన 12వ వార్డు అభ్యర్థి బోడ సామిల్ మాట్లాడుతూ...గత 30 సంవత్సరాల నుండి సిపిఎం పార్టీగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు అనేక ప్రజా ఉద్యమాలు చేసి అనేక సమస్యలను పరిష్కారం చేశానని గుర్తు చేశారు.ఈ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే 12వ వార్డు అభివృద్ధికై ప్రభుత్వంతో కొట్లాడి నిధులు మంజూరు చేపించి అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన ఓటర్లని వేడుకున్నారు.ఈనెల 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకి విజ్ఞప్తి చేశారు.

# ఉప్పల్ భగాయత్‌లో అభివృద్ధి పనులకు రూ.19 కోట్ల నిధులు మంజూరు

**హెచ్ఎండీఏ లేఅవుట్ కాలనీ వాసులకు నిధుల మంజూరు పత్రాలను అందజేసిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి**





**ఉప్పల్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్‌లో పలు అభివృద్ధి పనులకు రూ.19కోట్ల నిధులు మంజూరు అయ్యాయి.నిధుల మంజూరు పత్రాలను శనివారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ పరమేశ్వర్‌రెడ్డి,తో కలిసి కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి భగాయత్ కాలనీవాసులకు అందచేశారు.

**-మంజూరైన పనులు,నిధుల వివరాలు..**

రూ.9.80 కోట్లతో లేఅవుట్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం రూ.6కోట్లతో కమ్యూనిటీ సెంటర్ భవనానికి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు కంపౌండ్ వాల్ నిర్మాణం,ఇదే కాకుండా ఒపెన్ జిమ్ చిల్డ్రన్స్ ప్లే ఏరియా అభివృద్ధి,వాచ్‌మెన్ గది, గ్రీనరీ ఏర్పాటు, తదితర పనులను చేపట్టనున్నారు.రూ.3.10 కోట్లతో లేఅవుట్‌లోని ఖాళీ స్థలాల పరిరక్షణకు కంపౌండ్ వాల్స్ నిర్మాణం పనులు చేపట్టనున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు,గోనె అర్జున్ రెడ్డి,రవీందర్ రెడ్డి ఈగ సంతోష్ ముదిరాజ్, పూజల ప్రభాకర్ శ్రీహరి చంద్రశేఖర్ రెడ్డి శివ ప్రసాద్ రావు బాలయ్య శ్రీధర్ రెడ్డి రాజు వినోద్ సప్తగిరి రెడ్డి సోమ్ జంగయ్య,గౌరిగ రాజేందర్ సోమ్ బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

# దోమల నివారణకై చర్యలు తీసుకోవాలని వినూత్న నిరసన తెలిపిన ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ






**రామంతపూర్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)**ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు శనివారం సాయంత్రం వినూత్న తరహాలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ లో దోమల బెడద ఎక్కువగా ఉన్నప్పటికీ అధికారులు,పాలకులు పట్టించుకోకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు.ప్రజలు ఇంట్లో ఉన్న బయటకు వెళ్లాలన్న దోమల బెడతతో చాలా ఇక్కట్లు పడుతున్నారు.అధికారులకు పాలకులకు తెలియ జేసినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కోటల్లో జిహెచ్ఎంసి బడ్జెట్ కేటాయించినప్పటికీ కింది స్థాయికి వచ్చేసరికి ఎలాంటి నివారణ చర్య లేకపోవడంతో దోమలతో ఇబ్బందులు పడుతున్నారని,ఆ సమస్యలను పరిష్కరించాలంటూ నిరసన తెలియ జేశారు.ఈ సందర్భంగా కృష్ణ హోటల్ నుండి రామంతపూర్ మెయిన్ రోడ్ రాజీవ్ గాంధీ స్టాచు వరకు ర్యాలీగా వచ్చి నిరసన తెలియజేయడం జరిగింది. అధికారులు పాలకులు ఇప్పటికైనా మేలుకొని రోడ్లపై చెత్త వేయకుండా చెత్త కేంద్రాలను వెంటనే ఎత్తివేయాలని చెరువులోకి మరుగు నీరుని పంపకుండా చూడాలని రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూడాలని డిమాండ్ చేశారు.ఒకవేళ మీరు చర్యలు తీసుకోకపోతే ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చర్యలు చేపడతామని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస,వైస్ ప్రెసిడెంట్ రవీంద్రరావు ప్రధాన కార్యదర్శి జి.విజయ్ కుమార్,ముక్కాల సురేష్ గుప్తా,సిద్ధ గొని రాజు, జిల్లా కిరణ్ కుమార్,లావణ్య,డాన్ బిక్షపతి,కొంగర శ్రీనివాస్ సుధాకర్ కృష్ణ చారి మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని యాచకుడి మృతి..



**మేడ్చల్,ఫిబ్రవరి07 (సూర్యరేఖ)** గుర్తుతె లియని యాచకుడు మృతిచెందిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మేడ్చల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కండ్లకోయ ఆక్సిజన్ పార్కు సమీపంలో హిందుస్థాన్ పెట్రోల్ పంప్ పక్కన గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు వచ్చిన సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.మృతుడు సరైన ఆహారం అందక మరణించి ఉండ వచ్చని తెలిపారు.మృతుడి వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు లభించలేదని మృతుడి వివరాల కోసం చుట్టుపక్కల పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించామని మృతుని వివరాలు తెలిసిన వారు వెంటనే మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కోరారు.

## రామంతాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా సురేష్



**ఉప్పల్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** రామంతాపూర్(రామంతాపూర్ వెంకట్ రెడ్డినగర్, హబ్సిగూడ) ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.క్లబ్ అధ్యక్షుడిగా ధూపాటి సురేష్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎ.విజయేందర్ రెడ్డి ఉపాధ్యక్షుడిగా ఎం. ఆశోక్ ప్రధాన కార్యదర్శిగా ఎం.డి.జక్రియా కార్యదర్శిగా పి.నర్సిములు కోశాధికారిగా యాదగిరి గౌడ్,కార్యవర్గ సభ్యులుగా ముత్యంరెడ్డి కె.రాజు షేక్ పాషా,లను ఎన్నుకున్నారు.ఈ సందర్బంగా అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ... జర్నలిజం విలువలకు కట్టుబడి నీతి,నిజాయితీతో క్లబ్ పనిచేస్తుందని, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు.

## మండల కేంద్రంలో మెడ్ ప్లస్ సేవలు..




**నిజాంపేట,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** మండల కేంద్రంలో మెడిప్లస్ మెడికల్ షాపును ప్రారంభించడం జరిగింది.మండల ప్రజలందరికీ సులువుగా మందు మాత్రలపై 50నుంచి 80 శాతం డిస్కౌంట్ కేటాయించడం జరుగుతుందని తెలిపారు.అలాగే దీర్ఘ వ్యాధులకు సంబంధించి బీపీ, షుగర్,మోకాళ్ళ నొప్పులకు సంబంధించి మాత్రలను ఇంటి వద్దకు అందిస్తున్నామన్నారు.మండలంలో చుట్టుముట్టు గ్రామాల ప్రజలకు మెడిప్లస్ మెడికల్ షాప్ ఏర్పాటు చేయడంతో ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని ప్రజలకు చౌక ధరలలోనే మాత్రాలను అందిస్తున్నామని తెలిపారు.చక్కటి అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియం చేసుకోవాలని కోరారు.

## ప్రమాదకరమైన మలుపు వద్ద సూచిక బోర్డు ఏర్పాటు..



**నిజాంపేట,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ రాంపూర్ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిలో మూల మలుపు వద్దే ఓబావి ప్రమాదకరంగా మారింది.దీంతో రాంపూర్ గ్రామ సర్పంచ్ పోన్నబోయిన ప్రవీణ్, స్పందించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యగా సూచిక బోర్డును ఏర్పాటు చేశారు.ఈ రోడ్డు గుండా వెళ్లే ప్రయాణికులు జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సతీష్ గౌడ్,రాజు,స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరమ్,కు తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా జి.శ్రీవల్లిరెడ్డి ఎంపిక..



**హైదరాబాద్,ఫిబ్రవరి07 (సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్న తెలంగాణ హ్యూమన్ రైట్ జస్టిస్ ఫోరమ్ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జి.శ్రీవల్లిరెడ్డిని నియమించినట్టు సంస్థ చైర్మన్ డాక్టర్.వ్యాసభట్ శ్రీవాణి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు జి. శ్రీవల్లిరెడ్డి సంస్థలో తెలంగాణ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా నియమించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ... "మా మీద నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన చైర్మన్ డాక్టర్.వ్యాసభట్ శ్రీవాణి,మా నియామకానికి కృషి చేసిన జాయింట్ సెక్రటరీ అట్లూరి రేణుకలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం నా శక్తి మేరకు పనిచేస్తానని పేర్కొన్నారు.బాధితులకు అండగా నిలిచి,న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు."సంస్థ అభివృద్ధికి సద్వ్యవస్థాపకతతో పని చేయడంతో పాటు హక్కులు భంగమవుతున్న ప్రతిసారి తెలంగాణ హ్యూమన్ రైట్ జస్టిస్ ఫోరమ్ తరపున గట్టిగా స్పందిస్తామన్నారు.నా నియామకం సామాజిక బాధ్యతను మరింత పెంచినట్లుంది,"అని వారు అన్నారు.ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు స్థానిక ప్రముఖులు,సామాజిక కార్యకర్తలు నూతనంగా నియమితులైన శ్రీవల్లిరెడ్డిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీమల్లికార్జున స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం



హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)**ఓల్డ్ రామంతాపూర్ లోని శ్రీమల్లికార్జున స్వామి దేవాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ గా షాగా శ్రీధర్, సభ్యులుగా చిట్టికల కృష్ణా, ముదిగొండ అరుణ్ సాయి,శేఖర్ పంతులు సీమకండ్ల జంగయ్య,శిరీష్ గౌడ్,కాసరేల్ల శేఖర్ రెడ్డి,మెంగ శోభ,ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ. సురేందర్,ఎండోమెంట్ అధికారి ప్రణీత్,సీనియర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంది ఆగిరెడ్డి మహ్మద్ తౌఫిక్ రఫిక్ మేడిపల్లి విశాల్ రెడ్డి,నామ్ రాజి రెడ్డి, వల్లపు శ్రీకాంత్ యాదవ్,కంది శ్రావణ్ రెడ్డి బొడ్డుపల్లి రవి జలీల్ పాషా శామ్యూల్ ముత్యాల జంగయ్య ముత్యాల బాబు పెద్దిరాజు సందీప్ కుమార్ పంతులూరి భాస్కర్,సతీష్ గౌడ్,శిరీష్ గౌడ్ విజయ్ కె.స్వామి కాశీంగౌడ్, నాగమల్లయ్య కాశమల్ల శంకర్,శంకర్ గౌడ్ బెస్త భాస్కర్ చింటూ సచిన్ సలీం,రామ్ రాజు నయీం, మెంగా రవి సంతోష్ పెంటయ్య యాదగిరిరెడ్డి జంగా రెడ్డి సంధ్యారాణి అంబిక,గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలు దోహదం

శివరాంపల్లి జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో సీఎం కప్ క్రీడలు ప్రారంభం

క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి...పాఠశాలలో నిఘా నేత్రలు ప్రారంభం..

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్







క్రీడాకారులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శివరాంపల్లి జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో నిర్వహిస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం సీఎం కప్ -2026 క్రీడలను ముఖ్యఅతిథిగా టి.ప్రకాష్ గౌడ్ హాజరై తహసీల్దార్ రాములు,ఎంఈఓ శంకర్ రాథోడ్ ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. అనంతరం కబడ్డీ,ఖోఖో,వాలీబాల్ క్రీడాకారులను అభినందించారు.ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...శంషాబాద్ రాజేంద్రనగర్ గండిపేట మండలంలో క్రీడాకారులు ఎందరో ఉన్నారని, ప్రతిభను చాటెందుకు సీఎం క్రీడ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రజా పాలన ప్రభుత్వంలో క్రీడాలకు సీఎం రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు

**-సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగం..ఎమ్మెల్యే**

విద్యార్థుల భద్రత,పారదర్శకత మరియు పర్యవేక్షణను మెరుగుపరచడానికి పాఠశాలల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం చాలా ముఖ్యమని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం శివరాంపల్లి జడ్పీహెచ్ ఎస్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన 28 సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పడమటి శ్రీధర్ రెడ్డి ప్రాధసనోపాధ్యాయులు భూక్య శ్రీను నాయక్, ను అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...విద్యార్థుల భద్రతను పెంపొందించడం,పాఠశాల ఆవరణలో నిరంతర నిఘా ఉంచడానికి సీసీ కెమెరాల పాత్ర కీలకమని అన్నారు.ప్రతి పాఠశాలలో సిసి కెమెరాల ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానన్నారు.సిసి కెమెరాలను ఉపాధ్యాయులు నిర్వాహకులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో గండిపేట



ఎంఈఓ సునీల్,శంషాబాద్ ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, గ్రామ పెద్దలు ప్రభాకర్ రెడ్డి బి.శంకర్ లక్ష్మారెడ్డి, రణధీర్ రెడ్డి,జీవన్ దాస్ రమేష్ అమ్మ అదర్శపాఠశాల అధ్యక్షులు సునీత ఉపాధ్యాయులు సుదర్శన్ నరసింహచారి సరళమ్మ రూపాదేవి జనార్దన్ చారి ఉదయలక్ష్మి పద్మ సుధాకర్ ప్రసాద్ పరమేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ కార్యాలయంలో అగ్ని ప్రమాదం

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** హైదరాబాద్ లోని నాంపల్లి ప్రాంతంలో గల ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ కార్యాలయంలో అగ్ని ప్రమాదం సంభవించింది.ల్యాబ్ బిల్డింగ్ మొదటి అంతస్తులో మంటలు చెలరేగడంతో సిబ్బంది ఆందోళనకు గురయ్యారు.చుట్టుపక్కల ప్రాంతంలో తీవ్ర కలకలం చోటు చేసుకుంది.మంటల ఒక్కసారిగా వ్యాపించడంతో భవనం మొత్తం దట్టమైన పొగలు అలుముకోవడంతో సహాయక చర్యలకు తీవ్ర అంతరాయం కలిగింది. సమాచారం అందుకున్న అగ్నిమాపకశాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెస్తుంది.పొగ కమ్మేయడంతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి ఫైర్ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు.

**-పోరెన్సిక్ ల్యాబ్ లో అగ్నిప్రమాదంపై కేటీఆర్ సంచలన ఆరోపణలు..**

హైదరాబాద్ నాంపల్లిలోని పోరెన్సిక్ సైన్స్ ల్యాబ్లో జరిగిన అగ్నిప్రమాదంపై మంత్రి కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఓటుకు నోటు కేసులోని వాయిస్ రికార్డింగ్ ఆధారాలను చెరిపేసేందుకే ఈ ఘటన జరిగి ఉండొచ్చని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.




**-అగ్నిప్రమాదంపై డీసీపీ వివరణ..**

మొదటి అంతస్తులో మంటలు చెలరేగగా అగ్నిమాపక సిబ్బంది వాటిని అదుపులోకి తెచ్చారని డీసీపీ తెలిపారు.ల్యాబ్ లోని పరికరాలు ఆధారాలు ఎంతవరకు ధ్వంసమయ్యాయనే దానిపై స్పష్టత రావాల్సి ఉందని డీసీపీ పేర్కొన్నారు.కాగా ఈ ప్రమాదానికి గల కారణాలు,ఆస్తి నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కుష్టి వ్యాధిపై విద్యార్థులకు అవగాహన..



**నిజాంపేట,ఫిబ్రవరి07(సూర్యరేఖ)**మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో శనివారం కృషి వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కల్పించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడ్ల శ్రీకాంత్ అన్నారు. అలాగే విద్యార్థులతో కుష్టి వ్యాధిపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పిల్లలు తమ తల్లిదండ్రులకు కుష్టి వ్యాధి యొక్కలక్షణాలు దద్దుర్లు,దురద వివిధ రకాల లక్షణాలు కనిపించినట్లయితే వెంటనే హాస్పిటల్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రేణుక,ఉపాధ్యాయులు గణేష్,దశరథ,ఆశ వర్కర్ పుష్పలత,తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకుల దాడి..

మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్



**మేడ్చల్,ఫిబ్రవరి07 (సూర్యరేఖ)** అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని లాల్ గడి మలక్ పేట్ లో కాంగ్రెస్ గుండాలు బీఆర్ఎస్ పార్టీ నాయకులపై ఉద్యమ కారులపై చేసిన దాడిని మేడ్చల్ మున్సిపల్ 4వ వార్డు మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో శాంతి భద్రతలు మంటలో కలిసిపోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం శ్రమించిన,ఉద్యమకారులపై దాడి చేయడం సిగ్గుచేటు అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో ప్రశాంతంగా ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ నాయకులు రౌడీ షీటర్లను పెట్టి దాడులు చేయించడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ గుండాలకు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని,మూడు మున్సిపాలిటీలలో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ఓడిపోతుందని అక్కసుతోనే ఇలాంటి దుర్ఘటనలకు పాల్పడుతున్నారు అని అన్నారు.


## ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను పరిశీలించిన సబ్ కలెక్టర్..



**నాగల్ గిద్ద,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** కరస్ గుత్తిలో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను సబ్ కలెక్టర్ ఉమాహారతి పరిశీలించారు.2025 ఓటర్ల జాబితాను 2002 ఓటర్ల జాబితాతో సరి పోల్చే ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను శనివారం నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి మండల పరిధిలోని ఎస్కి కరస గుత్తి గ్రామాల్లో సందర్శించి ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఎలాంటి తప్పులు లేకుండా బిఎల్ఓలతోపాటు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వెంట తహసిల్దార్ సంగ్రామ్ రెడ్డి,ఆర్ఐ హనుమంత్ రెడ్డి,సర్పంచ్ కవిత నారాయణజాదవ్,ఉప సర్పంచ్ అమ్రేష్ గడ్డె,ఎస్సై రామకృష్ణ,కాశీపురం రెవెన్యూ సిబ్బంది ఉన్నారు..

## మత మార్పిడులపై ఉత్తరాఖండ్ సర్కారు ఉక్కపాదం,మరి తెలంగాణ సర్కారుకు ఏమైంది..

దేవర శ్రీనివాస్.



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి07 (సూర్యరేఖ)** మత మార్పిడులపై ఉత్తరాఖండ్ సర్కారు ఉక్కపాదం మోపిందని మరి తెలంగాణలో సర్కారుకు ఏమైందని భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ సందర్భంగా దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ...మత మార్పిడులపై ఉక్కపాదం మోపుతున్న ఉత్తరాఖండ్ బిజెపి సర్కారు ఖఠినగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఉత్తరాఖండ్ సర్కారు మత మార్పిడులపై సోషల్ మీడియా ద్వారా మత మార్పిడులు ప్రోత్సహించినా గాని,నేరుగా మత మార్పిడులకు బలవంతం చేసినా జీవిత ఖైదు,భారీ జరిమానా విధించేలా బిల్లుకు కేబినెట్ ఆమోదం ముద్ర వేశారని,మన దేశ ప్రధాని మోదీ పాలనలో ఇలాంటి చట్టం దేశం మొత్తం రావాలని దేవర శ్రీనివాస్ కోరుకుంటున్నామని తెలిపారు.

# సుప్రీంకోర్టు తీర్పుల అమలులో ప్రభుత్వం వైఫల్యం

## ఔట్సోర్సింగ్ ఉద్యోగులపై కొనసాగుతున్న దోపిడీకి ముగింపు కావాలి..

### మహమ్మద్ రాజమ్మద్

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చినా కానీ ఆతీర్పును అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ జాయింట్ అక్షన్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ రాజమ్మద్ తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత ప్రభుత్వం అనుసరించిన నిర్లక్ష్య ధోరణినే నేటి ప్రభుత్వం కూడా ఆచరిస్తూ అదే బాటలో కొనసాగిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వాలు మారుతున్నా పాలకులు మారుతున్నా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీవితాల్లో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి12సంవత్సరాలు పూర్తయ్యాయి సంబరాలు జరుపుకుంటున్న ప్రభుత్వాలు ఎన్నో ఉన్నాయి.కానీ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీవితాల్లో వేతన భద్రత లేదు,ఉద్యోగ భద్రత లేదు,కనీస గౌరవం లేదు ఇంకా ఎంతకాలం ఈ వెట్టిచాకిరి వ్యవస్థ కొనసాగుతుందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అమలులో ఉన్న ఏజెన్సీ వ్యవస్థ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల శ్రమను దోచుకునే వ్యవస్థగా మారిందని,దీన్ని తక్షణమే రద్దు చేసి ఉద్యోగులకు భద్రత కల్పించేలా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు తీర్పులను అమలు చేయకపోవడం ప్రజాస్వామ్యానికి అవమానం అని,తెలంగాణ ఏర్పడి12ఏళ్లు పూర్తయినా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బతుకుల్లో మార్పు లేదన్నారు.ఇక వెట్టిచాకిరిని మేము సహించం మా డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమం ఆగదని,ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని



మహమ్మద్ రాజమ్మద్ హెచ్చరించారు.

# జనహిత కిమ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకట్రావు**




**ఉప్పల్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)**జనహిత,కిమ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీరమా సహిత సత్యనారాయణస్వామి దేవాలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం పెద్ద ఎత్తున నిర్వహించారు. రామంతపూర్ సత్యనారాయణ ఆర్ఎస్ఎస్ శాఖ సభ్యుల సహకారంతో ఈశిబిరం సక్రమంగా ఏర్పాటు చేయబడింది.ఈ వైద్య శిబిరంలో వివిధ నైపుణ్యాలున్న పదిమంది వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది.ముఖ్యంగా పేద,నిరుపేదలకు ఈ శిబిరం ఎంతో ఉపయుక్తంగా నిలిచింది.మొత్తం 300 మందికి పైగా ప్రజలు ఈ శిబిరంలో వైద్య సేవలను పొందారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ. ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం అని,ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.పేదలకు అండగా నిలుస్తూ సేవ చేస్తున్న జనహిత సేవా ట్రస్ట్,కిమ్స్ ఫౌండేషన్ ప్రతినిధులు, సహకరించిన ప్రతి ఒక్కరినీ ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముతినేని జగదీష్,రాష్ట్ర బిజెపి మెడికల్ సెల్ కో-కన్వీనర్ డాక్టర్ సునీల్, కుమారస్వామి,శాఖ సభ్యులు నాగన్న, సత్యనారాయణరెడ్డి,గోపాల్ రెడ్డి,సంజయ్,శ్యామ్ హరిప్రసాద్ భవానిప్రసాద్ జగన్ మోహన్, పురుషోత్తం,దాము సత్యనారాయణ,జె.విక్రం,బి. నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతాశాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** జిల్లాలో ఆహారభద్రతశాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య,తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు,ఆహార భద్రత అధికారి వాసురామ్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు,ఆహార సంబంధిత వ్యాపార, వాణిజ్య సంస్థల నుండి ఆహార భద్రత శాఖ అధికారులు ఆహార నమూనాలు సేకరించి నాణ్యత ప్రమాణాలు పరీక్షించాలని తెలిపారు.ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో పర్యటించాలని,వివిధ యాజమాన్యాల కింద కొనసాగుతున్న ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను పరీక్షించాలని,ఆహార సంబంధిత వ్యాపార,వాణిజ్య సంస్థలలో కలిగి ఉన్న ఆహారం కాల పరిమితి,నాణ్యత పరీక్షించాలని సంబంధిత సంస్థలు కలిగి ఉన్న ధ్రువపత్రాలు పరిశీలించాలని, సరైన పత్రాలు లేని సంస్థలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు శుభ్రత ప్రమాణాలు పాటించేలా అవగాహన కల్పించాలని సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం నమూనాలను సేకరించి పరీక్షించాలని తెలిపారు. ఆహార సంస్థలకు సంబంధించిన ట్రేడ్ లైసెన్స్ లను పరిశీలించి కాలపరిమితి ముగిసిన వాటి వివరాలతో సంబంధిత మున్సిపాలిటీ,జిల్లా పంచాయతీశాఖ కార్యాలయానికి నివేదిక అందించాలని తెలిపారు. కాల పరిమితి ముగిసిన ఆహార పదార్థాలు లభించినట్లయితే పూర్తి వివరాలతో నివేదిక అందించాలని,చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆహార పదార్థాల నాణ్యత సంబంధించిన ఫిర్యాదుల కొరకు 7981904028 నంబర్ లో సంప్రదించవచ్చని,ఆన్ లైన్ లో వెబ్ సైట్ లో సంబంధిత వివరాలతో పాటు ఫోటో అప్ లోడ్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఆహారం నాణ్యత, ట్రేడ్ లైసెన్స్ లపై ఫిర్యాదు చేయాలనుకునే వారు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని ఫుడ్ సేఫ్టీ విభాగంలో రాతపూర్వకంగా చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధశాఖల జిల్లా అధికారులు, ఆహార భద్రత అధికారి మహేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాంపూర్‌లో ఎస్సీ వ్యక్తి ఇల్లు దగ్ధం..

**ముగ్గురు నిందితుల అరెస్ట్**




**చెన్నూరు,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** భీమారం మండలం ధాంపూర్ గ్రామంలో ఎస్సీ కులానికి చెందిన వ్యక్తి ఇంటిని తగులబెట్టిన ఘటనలో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారండధాంపూర్ గ్రామానికి చెందిన జంగపల్లి సులేమాన్(28), ఎస్సీమాదిగ,అదే గ్రామానికి చెందిన బీసీ(మంగళి) కులానికి చెందిన చెరుకు అంజలిని ప్రేమించి ఫిబ్రవరి 6న కరీంనగర్‌లో వివాహం చేసుకున్నాడు.ఈ విషయంపై ఆగ్రహించిన అంజలి కుటుంబ సభ్యులు చెరుకు అంజి(26),చెరుకు సంపత్ (30),చెరుకు లక్ష్మణ్ (55)గొడ్డళ్లు,పెట్రోల్‌తో సులేమాన్ తండ్రి జంగపల్లి పెద్ద పోషం ఇంటికి వెళ్లారు.ఇంట్లో ఎవరూ లేని సమయంలో తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లి గృహోపకరణాలను ధ్వంసం చేసి,పెట్రోల్ పోసి నిప్పంటించారు. దీంతో ఇల్లు పూర్తిగా కాలిపోయి బాధితుడికి భారీ ఆస్తి నష్టం జరిగింది. ఈ ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు భీమారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా,జైపూర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ వేంకటేశ్వర్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు.నిందితులను అవుడం ఎక్స్ రోడ్డు వద్ద అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి,వారి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన రెండు గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.

## ఎల్లంపేట13వ వార్డులో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలుస్తుంది..

**బిఆర్టియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్**




**మేడ్చల్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)**మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని డబిల్ పూర్ లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డబిల్ పూర్ లోని13వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి రాజ మల్లారెడ్డికి మద్దతుగా బిఆర్టియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ...మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు.కేసీఆర్ చేసిన అభివృద్ధి తమ అభ్యర్థులను గెలిపిస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో పరమేష్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ వినోద్,బీఆర్ఎస్ నాయకులు ఎర్రోళ్ల దయానంద్,ప్రవీణ్ రమేష్,సురేష్,శివారాజు, లింగేశ్వర్,భాను చందర్, అరుణ్,షీలా ఫోమ్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సిరాజుద్దీన్ శ్రీనాథ్,ప్రవీణ్,హరిప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## అతి త్వరలోనే విజయపురి కాలనీలో అభివృద్ధి పనులు..

**కాలనీలో విస్తృతంగా పర్యటించిన రజితపరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)**ఉప్పల్ డివిజన్ విజయపురికాలనీలో అతి త్వరలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కాలనీలో సీసీ రోడ్లు,డ్రైనేజీలు,ఇతర అన్ని రకాల సమస్యలను అభివృద్ధి పనులను చేపడుతూ పరిష్కరించనున్నట్టుగా తెలిపారు. కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి శనివారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి విజయపురి కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు డ్రైనేజీ,సీసీ రోడ్డు, మంచినీటి సమస్యల గురుంచి కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి దృష్టికి తెచ్చారు.అతి త్వరలోనే సీసీ రోడ్లు,మంచినీటి,డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు అభివృద్ధి పనులను చేపట్టి సకాలంలో పనులు పూర్తి చేసేలా సంబంధిత అధికారులను ఆదేశించనున్నట్టుగా ఈ సందర్భంగా కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డీ.ఈ.వెనీల్ గౌడ్,ఏ.ఈ. రాజ్ కుమార్, విజయపురికాలనీ అధ్యక్షులు లింగారెడ్డి,దేవిరెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి,జనరల్ సెక్రెటరీ శ్రీపతి నరేందర్ రెడ్డి సల్ల ప్రభాకర్ రెడ్డి,తుమ్మల రాజేందర్ రెడ్డి,జంగా రెడ్డి వెంకటేష్ ఎం.శ్రీనివాస్ రెడ్డి,ఎస్.మాధవరెడ్డి,కే. మల్లారెడ్డి,రాణి యమునా అమృత,సుబ్బమ్మ, మస్తాన్ రెడ్డి,వెంకట్ రెడ్డి,బిక్షంరెడ్డి,సుదర్శన్,జి. వెంకట్ రెడ్డి,మహేందర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,బిక్షపతి,పి. శ్రీనివాస్ రెడ్డి,జంగారెడ్డి తుమ్మల రాజేందర్ రెడ్డి,కే. శ్రీనివాస్,అల్లా బాషా నాగూర్ భాష,జాంగిర్, సోమిరెడ్డి ఎన్.రాజేందర్,సల్ల ప్రభాకర్ రెడ్డి,బొమ్మజి రత్నం,లెక్కల అంజిరెడ్డి,బెన్నీ భీమ్ సేన్,బడుగుల ఉపేందర్ యాదవ్ సుబ్బారెడ్డి,నాగునాయక్, మోహన్ నాయక్,అన్వర్ పాషా,కంచం మీద శ్రీనివాస్,సురేష్ యాదవ్, మౌలానా,చింతకింద శ్రీనివాస్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్పత్యాగమూర్తి రమాబాయి అంబేద్కర్

ఘనంగా రమాబాయి జయంతి వేడుకలు..

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** రమాబాయి అంబేద్కర్‌ను మహిళలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని మహాత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్ రాష్ట్ర యువజన అధ్యక్షుడు పుట్టపాక మహేందర్,రాష్ట్ర అధ్యక్షులు కే,ఎం,గురు చరణ్,లు అన్నారు.గోషామహల్ కుంట రోడ్ ప్రాంతంలో గల గోషామహల్ గవర్నమెంట్ హైస్కూల్ లో మహాత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్ ఆధ్వర్యంలో మాతా రమాబాయి128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహాత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్ రాష్ట్ర యువజన అధ్యక్షుడు పుట్టపాక మహేందర్,రాష్ట్ర అధ్యక్షులు కే,ఎం,గురు చరణ్,రాష్ట్ర విద్యార్థి యువ నాయకుడు కే.యం. అభిషేక్ నాని,లు పాల్గొని మాతా రమాబాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆమె సేవలను



స్మరించుకున్నారు.ఈ సందర్భంగా గవర్నమెంట్ హైస్కూల్ హెడ్మాస్టర్ కె.శశికళ కు,ఎం. అనూష, లను సత్కరించి రమాబాయి మెమోరియల్ అవార్డులను అందజేశార.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విజయానికి వెన్న ముక్కగా నిలిచిన గొప్ప త్యాగమూర్తియని,అత్యంత పేదరికంలోనూ అంబేద్కర్ విదేశీ విద్యసామాజిక పోరాటాల కోసం ఆమె ఎంతో కష్టాన్ని,ఒంటరితనాన్ని భరించారన్నారు.నిశ్శబ్ద గల సేవకురాలిగా భర్త ఉన్నంత ఆశయాలకు మద్దతుగా నిలిచి భారత సామాజిక చరిత్రలో ఆదర్శ ఇల్లాలుగా నిలిచిపోయారని గుర్తు చేసారు.అంబేద్కర్ విదేశాలలో చదువుతున్నప్పుడు,సామాజిక సేవలో మునిగిపోయినప్పుడు ఇంటి బాధ్యతలన్నీ ఒంటరిగా మోశారని,అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులను కూడా భరించి ఆయన లక్ష్యసాధనకు అడ్డుపడలేదని కొనియాడారు. అంబేద్కర్ సామాజిక సేవ కార్యక్రమాలలో ఎప్పుడు వ్యతిరేకించలేదని,భర్త పడుతున్న కష్టంలో భాగస్వామి అయ్యారన్నారు. ఎంతోమంది సంతానం చచ్చిపోయిన యశ్వంత్ అంబేద్కర్ ను పెంచి కుటుంబాన్ని నిలబెట్టారని 29ఏళ్ల పాటు అంబేద్కర్ వైవాహిక జీవితంలో రమాబాయి తనదైన శైలిలో ముద్రవేశారు గనుక ఆమెను మాత రమాబాయి అని గౌరవంగా పిలుస్తారన్నారు.

# బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కు జన్మదిన శుభాకాంక్షలు





## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ కి జన్మదిన సందర్భంగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,ఉప్పల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలోని కమిటీ సభ్యులు,కార్పొరేటర్ ప్రభుదాస్,రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వరావు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్లోని డాల్ఫిన్ స్విమ్మింగ్ పూల్ ఎదురుగా ఉన్న మైదానంలో వారు బర్త్డే సెలబ్రేషన్స్ జరిగాయి,వివిధ కాలనీలో అధ్యక్ష కార్యదర్శులు, వారి కమిటీ సభ్యులు, బస్తీ వాసులు,బీఆర్ఎస్ పార్టీ మరియు వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున విచ్చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



అనంతరం వారు సభను ఉద్దేశించి మాట్లాడుతూ గడిచిన 5 సంవత్సరాలలో చిల్కానగర్ డివిజన్ ప్రజలు వారిపై నమ్మకంతో వారి సతీమణి కార్పొరేటర్ బన్నాల గీతాని గెలిపించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. గడిచిన ఐదు సంవత్సరాలలో సుమారు రూ.115 కోట్లతో డివిజన్ అభివృద్ధి చేసామని,వారిపై నమ్మకం ఉంచి వారిని గెలిపించినందుకు బస్తీలలో కాలనీలలో డివిజన్ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని 100శాతం నెరవేర్చమని అన్నారు.గత ఐదు సంవత్సరాలు మమ్మల్ని ఆశీర్వదించి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవకాశమివ్వండి..అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా





17వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి చందనగిరి లావణ్య - శ్రీనివాస్

**రామకృష్ణాపూర్,జనవరి07(సూర్యరేఖ)** తమను ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని క్యాతన్ పల్లి 17వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి చందనగిరి లావణ్య -శ్రీనివాస్ స్పష్టం చేశారు. శనివారం వార్డు పరిధిలోని విద్యానగర్,శ్రీనివాస్ నగర్,రాజీవ్ చౌక్,భగత్ సింగ్ నగర్,లలో తన అనుచరులతో కలిసి తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భం గా క్యాతన్ పల్లి 17వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి చందనగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ. ప్రజల మనిషిగా బడుగు,బలహీన వర్గాల ప్రజా నాయకు డిగా ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేసేందుకు ముందుకు వచ్చానని,ఒక్క అవకాశం ఇచ్చి కౌన్సిలర్ గా గెలిపిస్తే అభివృద్ధికి బాటలు వేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోటీ చేస్తున్నానని చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి కౌన్సిలగా భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. సమస్యలను పరిష్కరించే సమర్థత, నిబద్ధత ఉన్నాయని,ప్రజల నుండి ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ ఆప్యాయతలను మరవలేనని,ఎక్కడికి వెళ్లినా తమ కుటుంబ సభ్యుడిగా భావిస్తూ సత్సంబంధాలతో అపూర్వ ఆదరణ లభిస్తుందని హర్షం వ్యక్తం చేస్తూ భారీ మెజారిటీలతో జయకేతనం ఎగురవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.వార్డు ప్రజలకు స్వచ్ఛందంగా సేవా దృక్పథంతో సేవ చేసేందుకు ముందుకు వచ్చానని వార్డు ప్రజలు తనను ఆదరించాలని కోరారు.వార్డ్ లో కనీస సౌకర్యాలు, మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉందని తాను గెలిచిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజీల నిర్మాణం చేపట్టి వార్డు అన్ని విధాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు.వార్డులో అర్హులైన వృద్ధులు వితంతు, దివ్యాంగులకు పెన్షన్ లు మంజూరుకు కృషి చేస్తానన్నారు.ఇళ్లు ఉన్న వారికి పట్టాలు ఇప్పిస్తానని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు,పెన్షన్ లు,పంచశీల మైదానం పునరుద్ధరణకు కృషి చేస్తానని తెలిపారు. వార్డులో దొంగల బెడద అధికంగా ఉందని,సిసి కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపడతానన్నారు. నిరుపేద ఉన్నత విద్యా వంతులకు,క్రీడాకారులకు చేయూత నివ్వడమే కాకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలుకు కృషి చేస్తానన్నారు.రాష్ట్ర కార్మిక, గనులశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో 17వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. నిస్వార్థంగా వార్డ్ ప్రజలకు సేవలు అందించేందు కు పోటీలో ఉన్నానని,చిత్తశుద్ధితో పని చేస్తానని వార్డు ప్రజలు తనను ఆదరించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ వార్డ్ ఇంచార్జీలు తుంగపిండి రాజేష్ కుమార్, నర్సయ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు.

## హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు త్వరలో ప్రారంభం:కార్పొరేటర్ శాంతిసాయి జన్ శేఖర్



**ఉప్పల్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)**రూ.30 కోట్లతో హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువును ఉప్పల్ నల్లచెరువు వలె సుందరీకరించే పనులను తొందర్లోనే ప్రారంభించినట్లు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలియజేశారు. శనివారం సుందరీకరణకు సంబంధించిన డిజైన్లు,డ్రాయింగ్ ల కొరకు కాంట్రాక్టు దక్కిన ఏజెన్సీ వారు సర్వే నిర్వహించడం జరిగింది.ముందుగా చెరువులోకి మురుగునీరు వెళ్లకుండా డైవర్షన్ నాలా నిర్మిస్తారని తర్వాత చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ సైకిలింగ్ ట్రాక్ గ్రీనరీ డెవలప్మెంట్ ఓపెన్ జిమ్ములు చెరువు మధ్యలో ఐలాండ్ ఇలా పెద్ద ఎత్తున సుందరీకరణ పనులు చేయనున్నట్లు కార్పొరేటర్ తెలియజేశారు.సర్వే నిర్వహిస్తున్న వారితో కార్పొరేటర్ వివరంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,హెచ్ఎంటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్,యాదగిరి రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు కట్ట బుచ్చన్నగౌడ్, చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు

## అక్రిడిటేషన్ కార్డుల కొరకు దరఖాస్తుల స్వీకరణ..

జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్,కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,ఫిబ్రవరి 07(సూర్యరేఖ)** అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు అర్హులైన జర్నలిస్టుల నుండి దరఖాస్తులు స్వీకరిం చడం జరుగుతుందని జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్,కలెక్టర్ కుమార్ దీపక్ శని వారం ఒక ప్రకటన లో తెలిపారు. సమా చార,పౌర సంబంధా లశాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్ వెబ్ సైట్ ప్రారంభించడం జరిగిందని, 2026-28 సంవత్సరానికి గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.ప్రస్తుతం కొనసాగుతున్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈనెల 28వ తేదీతో ముగియనుందని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.మీడియా యాజమా న్యాలు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కొరకు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని, అట్టి జాబితాలో ఉన్న అభ్యర్థులు ఈ నెల9వ తేదీ నుండి వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.

## ఈనెల 14నుంచి16 వరకు మహాశివరాత్రి వేడుకలు..

వాల్ పోస్టర్ ఆవిష్కరణలో ప్రణవభక్త సమాజం అధ్యక్షులు నరసింహ



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి 07(సూర్యరేఖ) :** మహాశివరాత్రి ఉత్సవాలను రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రసిద్ధిగాంచిన చిన్న అనంతగిరి శివాల యంలో కన్నుల పండుగ నిర్వహించేందుకు ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు శ్రీప్రణవ భక్త సమాజం అధ్యక్షులు మొంద్ర నరసింహ తెలిపారు.ఈ మేరకు ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది ఏర్పాట్లను చేస్తున్నామని ఆయన వివరించారు.భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యలో రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను సైతం అదే విధంగా చేపడుతున్నామని వివరించారు. మహాశివ రాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం సమాజం ఆధ్వర్యంలో నిర్వహించబోయే కార్యక్రమాలకు సంబంధించిన వాల్ పోస్టర్ను ఆయన సమాజం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ...మహాశివరాత్రి ఉత్సవాలను చిన్న అనంతగిరి శివాలయంలో ప్రతి ఏడాది సమాజం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు.భక్తులు ఈ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున తరలి రావడమే కాకుండా మూడు రోజులపాటు స్వామివారి నామస్మరణలోనే ఉంటారని వివరించారు.ఈనెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఉత్సవాలను కనుల పండుగ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పోస్టర్ ఆవిష్కర ణలో ఉపాధ్యక్షులు బర్ల మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్, కోశాధికారి స్తోత్ర భాష్యం హరినాథ్, కార్యదర్శులు కొండమీది హరినాథ్ రావుల గండయ్య,ముఖ్య సలహాదారు లు నారగూడెం మల్లారెడ్డి,కొలన్ సుభాష్ రెడ్డి,మ్యాడం రామేశ్వర్ రావు ప్రచార కార్యదర్శులు సాబాద విజ య్ కుమార్,మొంద్ర అయిలయ్య పెంటల సుధాకర్ రెడ్డి, మ్యాడం రాము చెట్టిగారి చిన్న నరేందర్,తుల్జగారి శ్రీరాములు ఎల్. వెంకటేష్,కైల రవీందర్ రెడ్డి, పాత్లావత్ రమేష్ నాయక్ మొంద్రరాజు యం. బాలసుబ్రమణ్యం యూ.శ్రీకాంత్ పవన్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ గా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా

**9వ వార్డు భారాస అభ్యర్థి కలకుంట్ల వంశీ కృష్ణ**



**క్యాతన్ పల్లి,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** తనను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని క్యాతన్ పల్లి 9వ వార్డు భారతీయ రాష్ట్ర సమితి అభ్యర్థి కలకుంట్ల వంశీ కృష్ణ తెలిపారు. శనివారం 9వ వార్డు పరిధిలోని అమ్మగార్డెన్,ఆర్ఆర్ నగర్, పద్మావతి కాలనీలలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రజల మనిషిగా బడుగు,బలహీన వర్గాల ప్రజా నాయకుడిగా ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేసేందుకు ముందుకు వచ్చానని ఒక్క అవకాశం ఇచ్చి కౌన్సిలర్ గా గెలిపిస్తే అభివృద్ధికి బాటలు వేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పోటీ చేస్తున్నానని కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి కౌన్సిలగా భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. సమస్యలను పరిష్కరించే సమర్థత, నిబద్ధత ఉన్నాయని,ప్రజల నుండి ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ ఆప్యాయతలను మరవలేనని,ఎక్కడికి వెళ్లినా తమ కుటుంబ సభ్యుడిగా భావిస్తూ సత్సంబంధాలతో అపూర్వ ఆదరణ లభిస్తుందని హర్షం వ్యక్తం చేస్తూ భారీ మెజారిటీలతో జయకేతనం ఎగురవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. వార్డు ప్రజలకు స్వచ్ఛందంగా సేవా దృక్పథంతో సేవ చేసేందుకు ముందుకు వచ్చానని,ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటానని,వార్డు ప్రజలు తనను ఆదరించాలని కోరారు. వార్డ్ లో కనీస సౌకర్యాలు, మౌలిక వసతుల కొరత తీవ్రంగా ఉందని తాను గెలిచిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా రోడ్ల నిర్మాణంతో పాటు డ్రైనేజీల నిర్మాణం చేపట్టి వార్డు అన్ని విధాల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. వార్డులో అర్హులైన వృద్ధులు వితంతు, దివ్యాంగులకు పెన్షన్,లు మంజూరుకు కృషి చేస్తానన్నారు. వార్డులో దొంగల బెడదను నివారించేందుకు సిసి కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపడతానన్నారు. నిరుపేద ఉన్నత విద్యా వంతులకు, క్రీడాకారులకు చేయూత నివ్వడమే కాకుండా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలుకు కృషి చేస్తానన్నారు. నిస్వార్థంగా వార్డ్ ప్రజలకు సేవలు అందించేందుకు పోటీలో ఉన్నానని,చిత్తశుద్ధితో పని చేస్తానని,వార్డు ప్రజలు తనను ఆదరించి తన కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భారాస నాయకులు, కార్యకర్తలు,ఆయన మద్దతు దారులు, అభిమానులు వార్డ్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మీకు సేవ చేసే అవకాశం నాకు ఇవ్వండి

మీతో ఉంటాను మన వార్డును మార్చి చూపిస్తాను..
ఓటరు దేవుళ్ల ఆశీర్వాదంతోనే మీ ముందుకు..
ఇది ఒక ఎన్నిక కాదు కాలనీ భవిష్యత్తుపై మీరు తీసుకునే నిర్ణయం
ఇది హామీల గోల కాదుడఅభివృద్ధికి పునాది
మాటల్లో కాదు చేతల్లో పని చేసి చూపిస్తాను..
బీజేపీ పార్టీ 14వ వార్డు అభ్యర్థి యెండ్లపల్లి దాసరి గణేష్..







**మేడ్చల్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** ప్రజల మధ్య నిలబడి,ప్రజల కోసం ఆలోచించే నాయకుడిగా ముందుకు వస్తున్నాను నన్ను ఆశీర్వదించండి అని ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని14వ వార్డు అభ్యర్థిగా బీజేపీ పార్టీ నుంచి పోటీ చేస్తున్న యెండ్లపల్లి దాసరి గణేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరుతున్నాడు. సాధారణ ప్రజల మధ్య నుంచే ఎదిగిన గణేష్‌కు ప్రజల కష్టాలు కొత్తవి కావు. తాగునీటి ఇబ్బందులు, పాడైపోయిన రోడ్లు, డ్రైనేజీ సమస్యలు,పారిశుద్ధ్య లోపాలు ఇవన్నీ ఆయన రోజూ ఎదుర్కొన్న సమస్యలే. అందుకే సమస్యల పరిష్కారాలపై ఆయన మాటలు అనుభవంతో నిండినవి.

**ఆశీర్వదించిన ఎంపీ ఈటెల రాజేందర్..**

ఎల్లంపేట పురపాలక సంఘంలోని 14వ వార్డు నుంచి బీజేపీ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలబడుతున్న యెండ్లపల్లి దాసరి గణేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. గురువారం ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని డబిల్ పూర్ గ్రామానికి వెళ్లిన ఈటల రాజేందర్ 14వ వార్డు నుంచి పోటీలో నిలబడుతున్న ఎండ్లపల్లి దాసరి గణేష్ కు శాలువాకప్పి ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ. కేంద్ర ప్రభు త్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అంది స్తుందని అలాంటి పార్టీ తరపున పోటీ చేసే అభ్య ర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**నేను మారను..వార్డును మార్చి చూపిస్తాను..**

14వ వార్డు బీజేపీ పార్టీ అభ్యర్థి యెండ్లపల్లి దాసరి గణేష్ బీజేపీ అంటే కేవలం ఒక పార్టీ కాదు. అభివృద్ధికి, క్రమశిక్షణకు,అవినీతిరహిత పాలనకు ప్రతీక. అదే సిద్ధాంతంతో స్థానిక పాలనలో మార్పు తీసుకురావాలనే సంకల్పంతోనే కౌన్సిలర్ గా పోటీ చేయడానికి మీ ముందుకు వచ్చాను. కౌన్సిలర్ గా నన్ను గెలిపిస్తే నేను మారను..మన వార్డును మార్చి చూపిస్తాను అనే ధైర్యమైన మాట మీకు ఇస్తున్నాను. ఓటర్ దేవుళ్ళ ఆశీర్వాదంతో విజయం సాధిస్తే అతి తక్కువ సమయంలో 14వ వార్డులో ఉన్న ప్రజలందరికీ ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయడంతో పాటు వార్డులో పరిశు భ్రమైన కాలనీలు,మెరుగైన మౌలిక సదుపాయాలు మహిళల భద్రత, యువతకు అవకాశాలు వృద్ధులు,పేదలకు అండగా ఉంటాను. ఈ మాటలు కాగితాలపై ఉన్న హామీలు కాదు..ఇదే నా భవిష్యత్ కార్యచరణ ప్రణాళిక. అందుకే అభివృద్ధి బాటలో ముందుకు సాగాలంటే బీజేపీ అభ్యర్థిగా మీ ఇంటి పెద్ద కొడుకుగా,అన్నగా, తమ్మునిగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించి మీ విలువైన ఓటు వేయండి.

# భువనగిరి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పరమేశ్వర్ రెడ్డి







**ఉప్పల్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)**భువనగిరి మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ కోఆర్డినేటర్ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి,భువనగిరి మున్సిపాలిటీలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రమోద్,తో కలిసి 10 వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బింగి సురేష్ తరపున విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ,కాంగ్రెస్ పార్టీ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని,మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అనుభవజ్ఞులైన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రహరీ గోడ పనులు ప్రారంభం..



**శివంపేట,ఫిబ్రవరి07(సూర్యరేఖ)**శివంపేట మండలం గుండ్లపల్లిలోని ప్రాథమిక పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన రూ. 10 లక్షల మంజూరైనవి,దీనికి సంబంధించిన ప్రారంభ పనులను గుండ్లపల్లి సర్పంచ్ పెంజర్ల మమత - నర్సింహా యాదవ్ చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మస్కూరి సత్యనారాయణ ముదిరాజ్,వార్డ్ మెంబర్ మస్కూరి సంతోష,దత్తుగౌడ్, సత్యనారాయణగౌడ్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## దివంగత లాలా పహలవాన్ చిత్రపటానికి నవరతన్ ఇండోరియా ఘన నివాళులు.



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** ప్రఖ్యాత కుస్తీ పోటీల విజేత,భారతీయ జనతా పార్టీ యువ మోర్చా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు లడ్డూ యాదవ్ తండ్రి దివంగత లల్లు లాల్ యాదవ్ పహల్వాన్ ఉర్ఫ్ ఆఫ్ బేగం బజార్ లాలా పహల్వాన్ దశ దిన కార్యక్రమంలో పరశురామ సేవా మండల వ్యవస్థాపక అధ్యక్షులు నవరతన్ ఇండోరియా బృందంతో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దివంగత లల్లులాల్ యాదవ్ పహల్వాన్ గత చరిత్రను నెమరు వేసుకున్నారు. నివాళులు అర్పించిన వారిలో భాజపా నేత బాలాజీ హివరే,సంఘ సేవకులు లోకేశ్ ఇండోరియా తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా నియోజకవర్గ స్థాయి సిఎం కప్ ఆటల పోటీలు..

**మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు**





**మంచిర్యాల,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** సిఎం కప్-2025 క్రీడల్లో భాగంగా నియోజకవర్గస్థాయి ఆటల పోటీలు అటహాసంగా నిర్వహించడం జరిగిందని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో జిల్లా యువజన క్రీడా సేవలశాఖ అధికారి గుర్రాల హనుమంతరెడ్డి, అధికారులు,క్రీడాకారులతో కలిసి పోటీల నిర్వహణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ...గ్రామీణ స్థాయి నుండి యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికి తీసేందుకు ప్రభుత్వం సిఎంకప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామీణ, మండల స్థాయి పోటీలను పూర్తిచేసుకుని నియోజకవర్గస్థాయి పోటీలను నిర్వహించడం జరుగు తుందని,ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు ఈనెల13వ తేదీన జరగనున్న జిల్లాస్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు మంచిర్యాల నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి దాదాపు 800 మంది క్రీడాకారులు హాజరయ్యారని, వాలీబాల్,కబడ్డీ ఖోఖో ఫుట్ బాల్,బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్,యోగా,ఇతర క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మండల విద్యాధికారి మాళవిదేవి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి రమేశ్,దండేపల్లి మండల విద్యాధికారి మంత్రి రాజు, మంచిర్యాల జిల్లా ఎస్జిఎఫ్ సెక్రెటరీ ఎండి. యాకూబ్, ఖేలో ఇండియా బాక్సింగ్ రాజేష్,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమేష్,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మైలారం శ్రీనివాస్,వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం నాయకులు రేణి రాజయ్య, కె.రామ్మోహన్ రావు, సూర సుదర్శన్,సిరంగి గోపాల్,బెల్లం శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఆర్.శ్రీనివాస్ రెడ్డి,విఠల్,సంతోష్, విజయ్ నందం శ్రీనివాస్,కె.జ్యోతి,సాగర్,రోజి వరకుమారి ఏ.వరలక్ష్మి గుమాస వరలక్ష్మి,సాగర్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# నలభై ఏళ్ల నమ్మకానికి దక్కిన బహుమానం

బీ-ఫారం ఇవ్వకపోవడం..

ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిండ్ల రాహుల్ యాదవ్ రాజకీయాల్లో విశ్వాసానికి విలువేది.?

పార్టీ సిద్ధాంతాన్ని నమ్మి జెండాను భుజాన వేసుకుని నలభై ఏళ్ల పాటు నడిచిన అడుగులకు నేడు అడ్రస్ లేకుండా పోయింది..

కష్టకాలంలో పార్టీని కాపాడిన మాకు గుర్తింపు లేనప్పుడు,కొత్తగా వచ్చే వారికి పార్టీ విలువలపై నమ్మకం ఎలా ఉంటుంది..

నిజాయితీ గల కార్యకర్తలను విస్మరిస్తే,భవిష్యత్తులో పార్టీ పునాదులు బలహీనపడే ప్రమాదం ఉంది..

ఎండనక వాననక జెండాను రెపరెపలాడించిన మామిండ్ల రాహుల్ యాదవ్ ప్రయాణం కార్యకర్తలకు స్ఫూర్తిదాయకం..







రాజకీయాల్లో విశ్వాసానికి విలువేది.? పదవులు వస్తుంటాయి,పోతుంటాయి.కానీ సిద్ధాంతాన్ని నమ్మి, జెండాను భుజాన వేసుకుని నలభై ఏళ్ల పాటు నడిచిన అడుగులకు నేడు అడ్రస్ లేకుండా పోయింది.కాంగ్రెస్ పార్టీ కోసం తన జీవితాన్ని ధారపోసిన ఎన్ఎస్ యూఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఒక సీనియర్ కార్యకర్త కుటుంబానికి ఈ ఎన్నికల్లో 'బీ-ఫారం' దక్కకపోవడం ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశమైంది.

**మేడ్చల్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా,ఎండనక వాననక కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించిన సదరు కార్యకర్త ప్రయాణం వందలమంది కార్యకర్తలకు స్ఫూర్తిదాయకం.ఇందిరమ్మ కాలం నుండి రాహుల్ గాంధీ వరకు పార్టీ పిలుపునిచ్చిన ప్రతి పోరాటంలో ముందున్నారు. తన వ్యక్తిగత ఆస్తులను సైతం పార్టీ కార్యక్రమాల కోసం ఖర్చు చేసి,కార్యకర్తలను ఏకోన్ముఖం చేసిన చరిత్ర ఆయన కుటుంబానిది. అలాంటి కుటుంబానికి టికెట్ కేటాయింపు సమయంలో 'విధేయత','విజయావకాశాల కంటే 'ఆర్థిక బలం'అనే సమీకరణాలకే అధిష్టానం ప్రాముఖ్యత ఇవ్వడం ఆకార్యకర్తను కోలుకోలేని దెబ్బతీసింది.

**అధిష్టానం తీరుపై పెల్లుబెకుతున్న ఆగ్రహం..**

పారాచూట్ నాయకులకు పట్టం కడతారా.? పార్టీని నమ్ముకున్న మమ్మల్ని నడిరోడ్డుపై వదిలేస్తారా?"అని సదరు కార్యకర్త అనుచరులు ప్రశ్నిస్తున్నారు. బీ-ఫారం నిరాకరించడం అంటే కేవలం ఒక వ్యక్తికి టికెట్ ఇవ్వకపోవడం కాదు,నలభై ఏళ్ల త్యాగాన్ని అవమానించడమేనని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మేము జెండా మోసింది పదవుల కోసం కాదు, పార్టీ సిద్ధాంతం కోసం.కానీ కష్టకాలంలో పార్టీని కాపాడిన మాకు గుర్తింపు లేనప్పుడు,కొత్తగా వచ్చే వారికి పార్టీ విలువలపై నమ్మకం ఎలా ఉంటుందని పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కార్యకర్తలే పార్టీకి ప్రాణం..**

నాయకులు మారుతుంటారు,కానీ కార్యకర్తలు శాశ్వతం. క్షేత్రస్థాయిలో పార్టీని బతికించేది వీరే. ఇలాంటి నిజాయితీ గల కార్యకర్తలను విస్మరిస్తే, భవిష్యత్తులో పార్టీ పునాదులు బలహీనపడే ప్రమాదం ఉంది.అధిష్టానం ఇప్పటికైనా పార్టీని నమ్ముకున్న వారికి సముచిత గౌరవం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## బెల్లంపల్లిలో ఫుడ్ పాయిజనింగ్ ఘటన ఆస్పత్రిలో బాలికలను పరామర్శించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్





**బెల్లంపల్లి,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని సమీకృత బాలికల వసతి గృహంలో ఆహార విషబాధకు గురై సుమారు 20 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆస్పత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న బాలికలను పరామర్శించారు.బాలికల ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఆయన,వారికి అత్యుత్తమ వైద్యం అందించాలని సూచించారు.ఘటనపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. సబ్ కలెక్టర్ మనోజ్ వసతి గృహాన్ని సందర్శించి పరిస్థితులను బాలికల ఆరోగ్య స్థితిని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే వసతి గృహంలోని వంటశాల,భోజన తయారీ విధానం, ఆహార నాణ్యత,పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించి ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. బాలికల ఆరోగ్య భద్రతపై రాజీ ఉండదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మనోజ్ ,ఓబిసి వైస్ ప్రెసిడెంట్ బండి ప్రభాకర్ యాదవ్ హాస్పిటల్ సూపర్నెంట్ రవికుమార్,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తపాల శాఖ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా తపాలా శాఖ ఇన్స్పెక్టర్ కులకర్ణి సందీప్**

**వెల్దుర్తి,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** తపాల శాఖ అందిస్తున్న సేవలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలశాఖ మెదక్ నార్త్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ కులకర్ణి సందీప్ అన్నారు వెల్దుర్తి పట్టణానికి చెందిన పంపరి సత్యనారాయణ గత ఏడాది తపాలశాఖలో రూ. 799 చెల్లించి ప్రమాద బీమా పాలసీని తీసుకొని ప్రమాదవశాత్తు గత కొన్ని రోజుల క్రితం చెరువులో పడి మృతి చెందాడు.కాగా మృతి చెందిన సత్యనారాయణకు తపాలాశాఖ నుండి మంజూరైన రూ.15 లక్షల బీమా చెక్కును శనివారం వెల్దుర్తి గ్రామపంచాయతీ ఆవరణలో చెక్కు పంపిణీ కార్యక్రమం తపాలశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా వెల్దుర్తి సర్పంచ్ దండెం ఆదర్శ్ మరియు ఉపసర్పంచ్ శ్రావణ్ కుమార్,లతో కలిసి బాధితుడు సత్యనారాయణ భార్య కళావతికి భీమా చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా తపాలా శాఖ సిబ్బంది మాట్లాడుతూ. కేవలం రోజుకి రూ.2 చెల్లించడం ద్వారా 15 లక్షల యాక్సిడెంట్ పాలసీ పొందవచ్చని ఇన్సూ రెన్స్ చేసుకోవడం ద్వారా ధీమాగా ప్రశాంతంగా ఉండవచ్చునని



అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో తపాల శాఖ ద్వారా అందిస్తున్న భీమా పాలసీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటికీ కొంతమందికి తపాలాశాఖ ద్వారా ఉత్తరాలను మాత్రమే చేరవేస్తారని మాత్రమే తెలుసని కానీ నేటి తపాలాశాఖ బ్యాంకింగ్ రంగం. బీమా పాలసీలు వంటి అన్ని సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. కనుక ప్రతి ఒక్కరు తపాలశాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకుని వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బలరాంరెడ్డి,ఐపిపిబి మెదక్ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్,పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ హర్షవర్ధన్,మెయిల్ ఓవర్సీస్ వినయ్ వెల్దుర్తి బ్రాంచ్ పోస్ట్మాస్టర్ మజార్,వివిధ గ్రామాల పోస్ట్ మాస్టర్లు,వెల్దుర్తి వార్డు సభ్యులు, పాల్గొన్నారు

# నాయకురాలిగా కాదు..సేవకురాలిగా పని చేస్తా

**6వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూరాకుల సుగుణ రమేష్**

**మేడ్చల్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజ బొల్లారం 6వ వార్డుకి చెందిన బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కురాకుల సుగుణ రమేష్ తనకు ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. తనను గెలిపిస్తే నాయకురాలిగా కాకుండా సేవకురాలిగా పనిచేస్తానని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు.మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను తన సొంత నిధులు వెచ్చించి అనేక అభివృద్ధి పనులను చేసారని తెలిపారు.వార్డులో ఎలాంటి సమస్య ఉన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు.ఈనెల 11వ తేదీన జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సుగుణ రమేష్ కోరుతున్నారు.




## పేద యువతి వివాహానికి అండగా నిలిచిన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ..



**మందమర్రి,ఫిబ్రవరి07 (సూర్యరేఖ)** ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద యువతి వివాహానికి అవసరమైన సామాగ్రిని అందించి తమ సేవా నిరతిని చాటుకున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ఆర్కె1ఎ ఏరియాలో నివాసం ఉండే లాడెన్ దంపతులకు నలుగురు సంతానం.ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించు కుంటున్నారు.కూతురు వివాహం నిశ్చయం కాగా పేదరికం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతుండగా స్థానికులు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు సమాచారం అందించగా స్పందించిన సంస్థ సభ్యులు దాతల సహకారంతో బీరువా,యాభై కిలోల బియ్యం,ఐదువేల రూపాయల నగదును లాడెన్ కుటుంబ సభ్యులకు అందించారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజిమొద్దీన్ మాట్లాడుతూ. నిరుపేద ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా సొసైటీ తరపున సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు తన్నీరు మధుకర్, ఉదయ్ కిరణ్,చోటు భాయ్, దెబ్బటి సాయి రాకేష్ పిసి,వోడ్నాల రాజేష్,ఆనంద్ లకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్య క్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షులు నదిపాట రాజు సభ్యులు జావిద్ పాషా ఇసాక్,జావిద్ ఖాన్,గోపాల్ సారయ్య,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలు..




**రాజేంద్రనగర్,ఫిబ్రవరి07(సూర్యరేఖ) :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ సేవలు మరువలేనివని రాష్ట్ర దళిత నాయకులు పత్యారా నరసింహ అన్నారు.ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని పిలుపునిచ్చారు.శనివారం బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి వేడుకలను రాజేంద్రనగర్ లోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన దళిత సంఘాల నాయకులతో కలిసి రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నరసింహ మాట్లాడుతూ..అంబేద్కర్ చూపిన అడుగుజాడల్లో తాను నడుస్తూ సమాజ హితానికి పనిచేసిన మహనీయురాలు రమాబాయి అంబేద్కర్ అని కొనియాడారు.ఆమె స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని వివరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత నాయకులు గొడుగు సంజీవ దళిత రత్న గ్రహీత మున్సిపల్ ఇన్చార్జి పంబల రాజు రాజేంద్రనగర్ కాన్స్టెన్సీ ఇన్చార్జి మంత్రి చంద్రశేఖర్,పచ్చ నర్సింగ్ రావు పోతురాజు యాదయ్య,ఏర్పుల కుమార్,సునిగంటి పెంటయ్య రాజేంద్రనగర్ కు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాట్ గుర్తుతో ఇండిపెండెంట్ అభ్యర్థుల జోరు..





**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి07 (సూర్యరేఖ)** క్రికెట్ బ్యాట్ గుర్తుతో ప్రధాన పార్టీ అభ్యర్థులకు దీటుగా ఇండిపెండెంట్ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తున్నారు.నిన్న అండర్ 19 క్రికెట్ వరల్డ్ కప్ సొంతం చేసుకున్న భారత జట్టు,నేటి నుండి టి20 వరల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్స్ ప్రారంభం కాగా అదే ఉత్సాహంతో స్థానిక క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలు ఈనెల 11వ తేదీన జరగనున్న తరుణంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు దీటుగా ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్న అభ్యర్థులు బ్యాట్ గుర్తుతో ప్రధాన పార్టీలతో ఏమాత్రం తగ్గకుండా పోటాపోటీగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా 7వ వార్డ్ ఇండిపెండెంట్ అభ్యర్థి గుర్రం శ్రీనివాస్,1వ వార్డుకు చెందిన ఇండిపెండెంట్ అభ్యర్థి గంగారపు రాజు,20వ వార్డుకు చెందిన ఇండిపెండెంట్ అభ్యర్థిని నడిగోట తిరుపతి క్రికెట్ బ్యాట్ గుర్తుతో పోటీ చేస్తూ శనివారం ప్రచారంలో కూడా అదే జోరు కొనసాగిస్తున్నారు.

## బిజెపి అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించండి..

**బిజెపి నాయకురాలు మౌనిక సుంకర..**



**రామాయంపేట,ఫిబ్రవరి07 (సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ నాయకురాలు,హైకోర్టు అడ్వకేట్ మౌనిక సుంకర ఓటర్లను కోరారు.శనివారం రామాయంపేట పట్టణంలో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించడం జరిగింది.బిజెపిలో పనిచేసే ప్రతి కార్యకర్త నాయకుడు నియమ నిబద్ధత ఉండి ఎలాంటి అవినీతి చేయకుండా న్యాయంగా పరిపాలన చేస్తారని ఆమె అన్నారు.నేడు దేశంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి రోజురోజుకు ప్రజాదారణ పెరుగుతుందని అన్నారు.గల్లి నుండి ఢిల్లీ దాకా బిజెపి ఉంటేనే దేశం అభివృద్ధి చెందడంతో పాటు ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభిస్తుందన్నారు. మున్సిపల్ లో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధికి సహకరించడంతో పాటు ఎక్కడ సమస్య ఉన్న పరిష్కరించడానికి అందుబాటులో ఉంటారని ఆమె అన్నారు.

## మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ స్థానం కైవసం చేసుకుంటాం:

**కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**ముర్తుజగూడలో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన ఎంపీ కొండ**





**మొయినాబాద్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కోరుకుంటున్నారని,దీనితో మొయినాబాద్ మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకోవటం ఖాయమని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.శనివారం మున్సిపాలిటీ పరిధిలోని మూర్తుజాగూడ 12వ వార్డులో కౌన్సిలర్ బిజెపి అభ్యర్థి మాదాపురం శ్రీకాంత్ ను గెలిపించాలని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రజలను కోరారు.ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుం దని అందుకోసం ప్రజలు ఆలోచించి కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో శ్రీకాంత్ ను గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మేకల వనితారెడ్డి,సీనియర్ పార్టీ నాయకులు విఠల్, సోల్కర్ రెడ్డి,హరి కిషన్ జి మల్లేష్ చారి బాలకృష్ణ బండారి అంబిక, రాకేష్ గౌడ్,శివ,సుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి12సమ్మెను విజయవంతం చేయాలి..

**సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు**



**బెల్లంపల్లి,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కైరిగూడ ఓపెన్‌కాస్ట్ వద్ద గేట్ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టి.మనీరామ్ సింగ్ మాట్లాడుతూ...కార్మికుల హక్కులకు భంగం కలిగించే విధానాలను వ్యతిరేకిస్తూ గని కార్మికులు సమ్మెలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.రాజబాబు, శివారెడ్డి, భోగె రవీందర్,టి.మనీరామ్ సింగ్,జి. దుర్గయ్య,ఎండి చాంద్ పాషా బండారి తిరుపతి, అంబాల మహేందర్,ఎన్నాం శంకర్,నీరటి రాజన్న, ఎం.పోషమల్లు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు.

**సిద్దిపేట** : సిద్దిపేట నగర పరిధిలోని వేములవాడ కమాన్ సమీపంలో గల శ్రీ రాజరాజేశ్వరి దాబాను శనివారం మున్సిపల్ మరియు టూ టౌన్ పోలీస్ అధికారులు సంయుక్తంగా సీజ్ చేశారు.గత బుధవారం 4.02.2026 రాత్రి సమయంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, సిద్ధిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ తో కలిసి నగరంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా హనుమాన్ నగర్‌లోని రాజరాజేశ్వరి దాబాలో ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా కొందరు వ్యక్తులు మద్యం సేవిస్తుండటాన్ని కమిషనర్ స్వయంగా గుర్తించారు. అదే రోజు రాత్రి దాబా యజమాని పోదేన్ల దశరథంతో పాటు మద్యం సేవిస్తున్న ఇతర వ్యక్తులపై సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రీత్ కుమార్ మరియు టూ టౌన్ పోలీసులు కలిసి సదరు దాబా ను అధికారికంగా సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట్ టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ. సిద్దిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న దాబా లలో ఎవరైనా అక్రమంగా మద్యం వ్యాపారం చేసినా, సిట్టింగ్ ఏర్పాటు చేసినా లేదా బెల్ట్ షాపులు నిర్వహించినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

# ఆదరించి గెలిపించండి..సేవ చేస్తా







## స్వతంత్ర అభ్యర్థి పోచమ్మల అశ్విని

**రామాయంపేట,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** మీ ఇంటి ఆడబిడ్డగా భావించి ఓటు వేసి కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజలకు సేవ చేస్తానని 9వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి పోచమ్మల అశ్విని ఓటర్లను కోరారు.శనివారం వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఇలాంటి పదవి లేకున్నా పట్టణ అభివృద్ధి కోసం ఎన్నో పోరాటాలు కార్యక్రమాలు చేశానని ప్రజలు ఆదరించి కౌన్సిలర్గా గెలిపిస్తే మరింత ఉత్సాహంగా పనిచేస్తానని అన్నారు. అశ్విని గతంలో రెవిన్యూ డివిజన్ కోసం,పట్టణ సమస్యలపై పలుమార్లు చేసిన పోరాటాల్లో చురుకుగా పాల్గొనడం జరిగింది.దీంతో ఆమె పేరు పట్టణ,మండల,జిల్లా వ్యాప్తంగా వ్యాపించింది. కాగా తనకు ప్రజలు వార్డులో దొంగలతో పడుతున్నారని గెలుపు ధీమాలో ఉన్నారు.

# బీసీల ద్రోహి మాధవరెడ్డిని భారాస పార్టీ నుండి బహిష్కరించాలి

**జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి**

**మంచిర్యాల,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** బీసీల ద్రోహి మాధవరెడ్డిని భారతీయ రాష్ట్ర సమితి పార్టీ బహిష్కరించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తా ప్రాంతంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీసీల ద్రోహి మాధవరెడ్డిని భారాస పార్టీ నుండి సస్పెండ్ చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు అమలుకై జీవో విడుదల చేస్తే అగ్రకులానికి చెందిన మాధవరెడ్డి 50శాతం సీలింగ్ రిజర్వేషన్లు దాటుతున్నాయని హైకోర్టును ఆశ్రయించడంతో ఆ జీవోను హైకోర్టు కొట్టి వేసిందని, దీంతో బీసీల కథ మళ్ళీ మొదటికి వచ్చిందని, అలాంటి వ్యక్తికి బారాస పార్టీ కౌన్సిలర్ గా బీఫామ్ ఇచ్చి ఎన్నికల ప్రచారంలో మాధవరెడ్డిని గెలిపించాలని ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు.బారాస పార్టీ 42శాతం రిజర్వేషన్లకు అనుకూలమని చెబుతూనే బీసీల ద్రోహి మాధవరెడ్డిని పార్టీలోనే ఉంచుకుంటూ ప్రచారం చేయడం అంటే బాధాకరమని అలాంటి మాధవరెడ్డిని పెంచి పోషిస్తున్న బిఆర్ఎస్ తన వైఖరి తేటతెల్లమైందని,దీన్ని బీసీ సమాజం గమనించాలని బీసీ సమాజాన్ని కోరారు. బీసీల నోటికాడి ముద్దను లాగేసుకుని బీసీలకు అన్యాయం చేసిన వారిని బిఆర్ఎస్ అక్కున



చేర్చుకోవడంతో బీసీల పట్ల బిఆర్ఎస్ వైఖరి బయటపడ్డదని అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ వైఖరి మార్చుకోవాలని, బీసీ సమాజం బిఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్,శాఖపురి భీమ్సేన్, చంద్రగిరి చంద్రమౌళి,వేముల అశోక్,అంకం సతీష్,రాజు సుధాకర్ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణ వేడుక





**పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి07(సూర్యరేఖ):** శ్రీవెంకటేశ్వర స్వామి కరుణ,కృప,కటాక్షాలు ప్రజలందరిపై ఉండి అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని రాజేంద్రనగర్ ఉప్పరపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపకులు ఆలయ ధర్మకర్త సామ భూపాల్ రెడ్డి అన్నారు. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శనివారం స్వామివారి కల్యాణ వేడుకను కన్నుల పండుగగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పలు పూజ కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. అందులో భాగంగా ఉదయం సుప్రభాత సేవ,విష్వక్సేన పూజ,స్వామి వారికి అభిషేకం నీరాజన మంత్రపుష్పం,ఋత్విక్ వరణం రక్షాబంధనం అగ్ని ప్రతిష్ట ధ్వజారోహణం అర్చన సహస్రనామార్చన ఎదుర్కోలు పలు పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. శ్రీవేంకటేశుని కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ బ్రహ్మోత్సవాల్లో నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ మేరకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారని వివరించారు.పెద్ద సంఖ్యలో స్వామిని భక్తులు దర్శించుకోవడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం స్వామి వారు పురవీధుల్లో భక్తులకు దర్శనం ఇవ్వడం కన్నుల పండుగగా స్వామిని దర్శించుకుని భక్తులు పునీతులయ్యారు. దీంతోపాటు నిర్వహించిన అన్నదాన కార్యక్రమం లో స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రాంతంలో సమ్మె విజయవంతం చేయండి

**నాలుగు లేబర్ కోడ్ లు రద్దయ్యే వరకు పోరాడండి**

**ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి కన్యగారి నర్సింహ్మారెడ్డి పిలుపు**





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి కన్యగారి నర్సింహ్మారెడ్డి అన్నారు.బుద్వేల్ ప్రాంతంలో పనిచేసే వందలాదిమంది కార్మికులు ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.అందులో భాగంగా శనివారం కార్మికులకు సంబంధించిన కరపత్రాలు వాడవాడ పంచుతూ కార్మికులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని ఉద్యోగ భద్రత లేదని ఆయన వాపోయారు. కార్మిక చట్టాలను అమలు చేయకుండా పరిశ్రమ యాజమాన్యాలు కార్మికులతో ఎక్కువ గంటలు పనిచేయించి మోసం చేస్తుందని ఆయన విమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులు తెచ్చి కార్మిక వర్గానికి సమ్మె చేసే హక్కు సంఘం పెట్టుకునే హక్కు బేరసారాల హక్కు లేకుండా చేసిందని 29 కార్మిక చట్టాలను లేకుండా చేసిందని అన్నారు. నాలుగు లేబర్ కోడులు రద్దయ్యే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని అన్ని సంఘాల నాయకులు,కార్మికులు ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో పాల్గొనాలని పిలుపుని చ్చారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు జి.సత్యం రామచంద్రయ్య సాబీర్ పాండు సుధాకర్ వాణి మౌనిక మునేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే పరిశోధనలపై ఆసక్తిని పెంపొందించాలి







రవి బ్రిలియంట్ స్కూల్లో సైన్స్ ఫెయిర్ లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులలో దాగివున్న ఆసక్తులను గుర్తించి,వారిని ప్రోత్సహిస్తూ వారిలో నూతన ఆలోచనలను రేకెత్తించి,వారిని పరిశోధనల వైపు అడుగులు వేయించగలిగినప్పుడు మన దేశానికి నూతన పరిశోధకులను శాస్త్రవేత్తలను అందించడం సులువు అవుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ మేరకు మైలార్ దేవ్ పల్లి డివిజన్ కాటేదాన్ రవి బ్రిలియంట్ హైస్కూల్ నిర్వాహకులు ఉపాధ్యాయులు ఎంతగానో శ్రమిస్తున్నారని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.శనివారం రవి బ్రిలియంట్ హైస్కూల్లో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థుల ప్రదర్శనలను తిలకించారు.అనంతరం ఆయన విద్యార్థులను అడిగి ప్రదర్శనలకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...విద్యార్థులు పరిశోధనలపై దృష్టి పొందేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని అన్నారు.అందుకు ప్రతి ఉపాధ్యాయుడు సామాజిక బాధ్యతగా పనిచేయాలని వివరించారు. పరిశోధనలను నిరంతరం నిర్వహించడం వల్ల నూతన ఆవిష్కరణలను సాధ్యమైతాయని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించే బోధన మీదే విద్యార్థి ఆలోచనలు ముందుకు సాగుతాయని వివరించారు.రవి బ్రిలియంట్ స్కూల్లో ఏర్పాటుచేసిన ప్రదర్శనలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఇలాంటి ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులను ఆయన అభినందించారు.అత్యంత పేద కుటుంబంలో పుట్టి కష్టపడి మిస్సైల్ మెన్ గా ఎదిగి దేశానికే రాష్ట్రపతిగా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నిలిచారని,ఆయననే స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మద్దెల మాధవిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### పదో వార్డు అభివృద్ధి మాధవితో సాధ్యమవుతుంది..
### బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ కాంటారెడ్డి తిరుపతిరెడ్డి..







**రామాయంపేట,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** పదవ వార్డు కౌన్సిలర్ గా మద్దెల మాధవి రమేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ కంటారెడ్డి తిరుపతి రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.శనివారం పదవ వార్డుకు భారీ ఎత్తున కార్యకర్తలతో కలిసివచ్చి సభ ఏర్పాటు చేసి మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పట్టణంలో ఏమీ లేదని గతంలో చేసిన తమ ప్రభుత్వమే చేసిన పనులు తప్ప కొత్తగా ఏమి జరగలేదని అన్నారు.పదో వార్డు అభివృద్ధి చెందాలంటే మాధవి రమేష్,లతో సాధ్యమవుతుందని అన్నారు.అలాగే సొంతంగా ఏర్పాటుచేసిన మేనిఫెస్టో కూడా అందరికీ నచ్చేలా సంతృప్తిగా ఉందన్నారు.మాధవిని కౌన్సిలర్గా గెలిపిస్తే వార్డుకు మంచి రోజులు వస్తాయన్నారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి సంక్షేమ పథకం పక్కాగా అమలు అయ్యేవి అని అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి ఇప్పటివరకు మీనమేషాలు లెక్కిస్తుందన్నారు. వార్డు సభ్యులకు ఏ చిన్న సమస్య వచ్చిన అందుబాటులో ఉండే మాధవి రమేష్ ను గెలిపించుకొని బిఆర్ఎస్ పార్టీకి బహుమతిగా ఇవ్వాలని ఆయన వార్డు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కలవకుండా సర్పంచ్ అందే కొండల్ రెడ్డి,ఇంచార్జ్ రవీందర్,బాదే చంద్రం, వగ్గు శ్రీకాంత్ సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# జోరు పెంచిన బిజెపి ప్రచారం







పట్టణంలో భారీగా బైక్ ర్యాలీ..
అధిక సంఖ్యలో బైక్ ర్యాలీలో పాల్గొన్న మహిళలు.

**రామాయంపేట,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బిజెపి పార్టీ జోరు పెంచింది.శనివారం పట్టణంలోని అన్ని వార్డుల్లో బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం పట్ల పట్టణంలో అందరి చూపు బిజెపి వైపు మళ్ళింది.ఈ బైక్ ర్యాలీలు,ప్రచారాలు గతంలో బిజెపి ఎన్నడు కూడా చేయని విధంగా చేసిందని పట్టణంలో వినికిరి వినిపిస్తోంది.ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో తమ సత్తా చాటామని పార్టీ నాయకులతోపాటు కౌన్సిలర్ అభ్యర్థులు ధీమాగా ఉన్నారు.

## గంజాయితరలిస్తున్న ముగ్గురు అరెస్టు..
## 1.436 కేజీల సీజ్



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** అక్రమంగా అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సులేమాన్ నగర్లో గుట్టు చప్పుడు కాకుండా ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న1.436 కేజీల గంజాయిని విశ్వసనీయ సమాచారం ప్రకారం టాస్క్ ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.గంజాయి తరలిస్తున్న యువకులు ముబీన్(29)సాదా జాహెద్ జహనీ(26) అయూబ్ ఖాన్(23)లుగా పోలీసులు గుర్తించారు.కేజీన్నర గంజాయి,4,540 రూపాయల నగదు,4 సెల్ ఫోన్లు, ముగ్గురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కేసు నమోదు చేసిన అత్తాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి..

కలెక్టర్ కుమార్ దీపక్



**బెల్లంపల్లి,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బెల్లంపల్లి మండల కేంద్రంలోని షెడ్యూల్డ్ కులాల సమీకృత బాలికల వసతి గృహంలో అస్వస్థతకు గురైన విద్యార్థినులను ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు.అనంతరం సబ్ కలెక్టర్ మనోజ్, ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్‌లతో కలిసి వసతి గృహాన్ని పరిశీలించారు.శుక్రవారం రాత్రి భోజనం అనంతరం 16మంది విద్యార్థినులు అస్వస్థతకు గురికావడంతో చికిత్స అందించగా ప్రస్తుతం వారు కోలుకున్నారని తెలిపారు.ఈ ఘటనపై సంక్షేమ అధికారి సుజాతకు షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు పేర్కొన్నారు.

## బిజెపి ఇంటింటా ప్రచారం జోరు..



**రామయంపేట,ఫిబ్రవరి07(సూర్యరేఖ)** రామయంపేట మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పదవ వార్డులో బిజెపి పార్టీ ప్రచారం ఊపందుకుంది. బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి దోమకొండ తిరుమల రాములు,ఇంటింటా తిరుగుతూ ఓటర్లను కలుస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రజల మధ్యకు నేరుగా వెళ్లి,వార్డు సమస్యలపై అవగాహన పెంచుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఆమె ప్రచారం కొనసాగుతోంది. “పదవ వార్డు అభివృద్ధే నా లక్ష్యం అభ్యర్థి దోమకొండ తిరుమల రాములు పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్ల పరిశీలన

**మహబూబ్ నగర్ :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ నెంబర్ : 11, బండమీదిపల్లి ప్రాంతంలో గల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డి.జానకి, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఫిబ్రవరి 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన భద్రతా చర్యలపై సంబంధిత అధికారులకు ఎస్పీ గారు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల రాకపోకలు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, ఓటర్లు ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద కాంపౌండ్ వాల్ లేని ప్రాంతాల్లో తాత్కాలిక బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల అదనపు బందోబస్తు సిబ్బందిని నియమించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తూ, చట్టసౌకర్యాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, మహబూబ్నగర్ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ నిర్మూలన రథయాత్ర ప్రారంభించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



**వనపర్తి :** రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థల ఆధ్వర్యంలో బాల్య వివాహ నిర్మూలన రథయాత్రను జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మరియు జిల్లా ఎస్పీ సునీత రెడ్డి మరియు జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ప్రాజెక్టు ఆఫీసర్స్ జునైద్ మరియు సుచేత తో కలిసి కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జెండా ఊపి ప్రారంభించారు . బాల్య వివాహాలకు వ్యతిరేకంగా రూపొందించిన కరపత్రాల ను మరియు పోస్టర్లను కలెక్టర్ మరియు ఎస్పి ఆవిష్కరించారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్స్ జునైద్ మరియు సుచేత లను జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ శాలు వాతో సన్మానించడం జరిగింది.బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.అనంతరం కలెక్టర్ కార్యాలయ గేటు వరకు ర్యాలీ తీశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహం చేయుటకు ప్రయత్నించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాల్య వివాహ నిషేధ రథయాత్ర వాహనం వనపర్తి జిల్లాలోని గ్రామాలలో 30 రోజులపాటు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తుందని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాంబాబు వారి సిబ్బంది, అన్ని విభాగాల జిల్లా స్థాయి అధికారులు, సిడిపిఓలు, డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ సిబ్బంది, లేబర్ డిపార్ట్మెంట్ సిబ్బంది, ప్రాజెక్టు కోఆర్డినేటర్స్ అడ్విన్ థామస్, చంద్రశేఖర్, విశ్వకాంత్, సోషల్ మొబిలైజర్స్ రాజశేఖర్ కన్నన్ కుమార్ దివ్యభారతి ముబిన్ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ప్రాజెక్ట్ జోగులాంబ గద్వాల జిల్లా మరియు మహబూబ్నగర్ జిల్లా సిబ్బంది, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సీనియర్ సిబ్బంది శ్రీలక్ష్మి అరుణ జ్యోతి కలెక్టర్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## 'టాక్సిక్' తెలుగు రాష్ట్రాల డీల్ క్లోజ్..

రాకింగ్ స్టార్ యశ్ ప్రెస్టీజియస్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్'. హై ఎక్స్‌పెక్టేషన్స్‌తో తెరకెక్కిన ఈ చిత్రం మార్చి 19న వరల్డ్ వైడ్‌గా గ్రాండ్ రిలీజ్ కానుంది. ఇదిలా ఉంటే.. రిలీజ్‌కు ముందే 'టాక్సిక్' సరికొత్త రికార్డ్స్‌ను క్రియేట్ చేస్తోంది. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు ఈ సినిమా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన హక్కులను రూ.120 కోట్లకు సొంతం చేసుకున్నారు. దీంతో ఇది నాన్ తెలుగు సినిమాకు కోసం జరిగిన ఆల్‌టైమ్ బిగ్గెస్ట్ డీల్‌గా మారింది. ఈ ఏడాది విడుదల కానున్న మోస్ట్ అవెయిటెడ్ మూవీగా టాక్సిక్ కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో టాక్సిక్ నిర్మాతలకు శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్‌కు మధ్య ఈ హిస్టారికల్ డీల్‌తో సినిమాపై బజ్ మరింతగా పెరిగింది. ఏపీ, తెలంగాణ హక్కుల కోసం మూడు అగ్ర సంస్థలు పోటీ పడగా చివరకు దిల్ రాజు నేతృత్వంలోని శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్‌కు ఈ డీల్ దక్కింది. ఈ సందర్భంగా శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ దిల్ రాజు మాట్లాడుతూ.. "ఇండియన్ సినీ ఇండస్ట్రీలోని పెద్ద స్టార్స్‌లో యశ్ ఒకరు. కెజియఫ్ 2 తర్వాత ఆయన మార్కెట్ మరింతగా పెరిగింది. ఆయన నెక్ట్స్ సినిమా టాక్సిక్ కోసం ఆడియెన్స్ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. నాలుగేళ్ల తర్వాత వస్తోన్న ఈ సినిమాపై ఉన్న అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇలాంటి ప్రెస్టీజియస్ మూవీని మా ఎస్వీసీ బ్యానర్‌పై తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు రానుండటం చాలా ఆనందంగా ఉంది. యశ్‌తో ఇలాగే మరిన్ని సినిమాలు చేయాలని ఆశిస్తున్నాం" అన్నారు.




## మరో అర్జున్ రెడ్డి? ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్న 'నిలవే' ట్రైలర్!

టాలీవుడ్ యువ నటులు సౌమిత్ రావు, శ్రేయాసి సేన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'నిలవే' వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 13న ఈ చిత్రం థియేటర్లలో విడుదల కాబోతుండగా తాజాగా ట్రైలర్‌ను వదిలింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ విడుదలైనప్పటి నుంచి సినీ ప్రియులు దీనిని సందీప్ రెడ్డి వంగా 'అర్జున్ రెడ్డి' సినిమాతో పోలుస్తున్నారు. ట్రైలర్‌లో హీరో ఎమోషన్స్, మేకింగ్ స్టైల్ మరియు రొమాంటిక్ సీన్స్ చాలా రా (ఘుఖ) గా మరియు బోల్డ్‌గా ఉండటంతో , నెటిజన్లు దర్శకుడు సౌమిత్ రావును సందీప్ వంగా స్టూడెంట్‌లా ఉన్నాడే అని ప్రశంసిస్తున్నారు. లవ్‌స్టోరీగా రాబోతున్న ఈ చిత్రంలో హర్ష చెముడు, సుప్రియా ఐసోలా, జీవన్ కుమార్ కీలక పాత్రల్లో కనిపిస్తుండగా.. సౌమిత్ రావు & సాయి వెన్నం సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి కళ్యాణ్ నాయక్ సంగీతాన్ని అందించాడు.

## క్రూరమైన పాత్రలో రిషబ్ సాహ్నీ



విరాట్ కర్ణ హీరోగా అభిషేక్ నామా దర్శకత్వంలో రాబోతున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'నాగబంధం'. ఈ వేసవిలో విడుదలకు సిద్ధమవుతోన్న ఈ చిత్రం నుంచి తాజాగా టీజర్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. మహా శివరాత్రి స్పెషల్‌గా ఈ నెల15న టీజర్ విడుదల కానున్నట్లు తెలిపారు. దీంతో పాటు ఈ ఇతిహాస కథనంలోని మరో కీలక పాత్ర ఫస్ట్ లుక్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. బాలీవుడ్ 'ఫైటర్'లో తన అద్భుతమైన ప్రజెన్స్‌తో ఆకట్టుకున్న రిషబ్ సాహ్నీ నాగబంధంలో ఆఫ్ఘన్ సుల్తాన్ అబ్దాలి పాత్రను పోషిస్తున్నట్లు అఫీషియల్‌గా ప్రకటించారు. 1750లో బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో భారత్‌లో అబ్దాలీ చేసిన దండయాత్రలు, దేవాలయాల దోపిడీ, అపార సంపద కోసం అతడు చేసిన క్రూర ప్రయత్నాలను చూపించబోతున్నారు. ఇక రిలీజ్ చేసిన ఈ హై-వోల్టేజ్ పోస్టర్‌లో చుట్టూ మెరుస్తున్న కళ్లతో ఉన్న తోడేళ్ల గుంపు అతని చుట్టూ చేరడం పాత్రలోని క్రూరత్వాన్ని మరింత పెంచుతుండగా.. సినిమాపై మరింత క్యూరియాసిటీ పెంచుతోంది.



## ఫంకీ ట్రైలర్.. అనుదీప్ మార్క్ కామెడీ, పంచులు

గతేడాది 'లైలా' సినిమాతో బొక్కబోర్లా పడ్డాడు హీరో విశ్వక్‌సేన్. ఈసారి ఎటువంటి ప్రయోగాలు చేయకుండా కామెడీ జానర్ ఎంచుకున్నాడు. జాతిరత్నాలు ఫేమ్ అనుదీప్ దర్శకత్వంలో ఫంకీ సినిమా చేశాడు. డ్రాగన్ బ్యూటీ కయాదు లోహర్ కథానాయికగా నటించింది. శనివారం (ఫిబ్రవరి 7న) ఫంకీ ట్రైలర్ రిలీజ్ చేశారు.


**ట్రైలర్ నిండా పంచులే**

ట్రైలర్ ప్రారంభం నుంచే పంచులతో, కామెడీతో అదిరిపోయింది. మీ అమ్మకు ఆపరేషన్ చేయాలంటే నాకు రాదు డాక్టర్ అన్న డైలాగ్‌తో వీడియో మొదలైంది. ఓనర్‌కు రెంట్ కట్టుడు వంటివన్నీ నాకు గలీజ్ అనిపిస్తయ్ అంటాడు హీరో. ట్రైలర్ ముగింపు వరకు పంచులకు లోటే లేకుండా కట్ చేశారు. మొత్తానికి ట్రైలర్‌తోనే మంచి హైప్ ఇచ్చారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ మూవీ ఫిబ్రవరి 13న విడుదలవుతోంది.

## 'ధురంధర్' బ్యూటీ షాకింగ్ రియాక్షన్!

బాలీవుడ్ యంగ్ బ్యూటీ ఆయేషా ఖాన్ 'ధురంధర్'లో 'షరారత్' సాంగ్‌తో ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ అమ్మడు ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉంది. వరుస అవకాశాలు అందుకుంటోంది. తాజాగా, ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ బ్యూటీ, తనను స్టార్ డాన్సర్లు నోరా ఫతేహి, తమన్నా భాటియాతో పోల్చడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియాలో తనను వారిద్దరితో పోలుస్తూ వస్తున్న రీల్స్‌ను తాను చూశానని, అయితే వారితో తనను పోల్చుకోవడం అస్సలు నచ్చదని క్లారిటీ ఇచ్చింది. "నోరా, తమన్నా అద్భుతమైన మహిళలు. నోరా స్టేజ్ పెర్ఫార్మెన్స్, ఎనర్జీ చూస్తుంటే నాకు ఆశ్చర్యం వేస్తుంది.. తను చేసేది నేను ఎప్పటికీ చేయలేను" అంటూ నోరాపై తనకున్న గౌరవాన్ని చాటుకుంది. ఇక తమన్నా గురించి మాట్లాడుతూ.. "తమన్నా ఎప్పటి నుంచో ఇండస్ట్రీలో ఉంది. ఎన్నో గొప్ప పనులు చేస్తోంది. 'ఆజ్ కీ రాత్' సాంగ్‌లో ఆమెను చూసి నేను ఫిదా అయిపోయాను. నేను ఇండస్ట్రీకి కొత్త, ఇంకా నేర్చుకోవాల్సింది చాలా ఉంది" అని ఆయేషా చెప్పుకొచ్చింది. ఎవరైనా తనను వారితో పోల్చితే తనకు సంతోషం కలగదని, వారి జర్నీ వేరని స్పష్టం చేసింది. అదే విధంగా తన కో-స్టార్ క్రిస్టల్ డిసౌజాతో మనస్పర్థలు ఉన్నాయనే వార్తలను కూడా ఆమె కొట్టిపారేసింది. తామిద్దరం అప్పుడప్పుడు కలుస్తూనే ఉంటామని, తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఈ సందర్భంగా ఆయేషా ఖాన్ క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి.





## గ్లోబల్ బ్యూటీకి మరో బంపర్ ఆఫర్

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ఇండియన్ సినిమా బాక్సాఫీస్‌పై దండయాత్రకు సిద్ధమైంది. అటు టాలీవుడ్, ఇటు బాలీవుడ్ నుంచి భారీ ప్రాజెక్టులతో ఆమె వార్తల్లో నిలిచింది. దర్శకధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' తో ఆమె టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వనుంది. ఈ సినిమాలో మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనుండగా, ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. ఇదిలా ఉంటే.. తాజాగా, ప్రియాంక చోప్రాకు సంబంధించిన మరో హాట్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. బాలీవుడ్ సూపర్ హీరో ఫ్రాంచైజీ 'క్రిష్-4'లో ఆమె లీడ్ రోల్‌లో కనిపించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. హృతిక్ రోషన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో మళ్లీ ప్రియాంకనే హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు సమాచారం. హృతిక్-ప్రియాంక జోడీగా గతంలో వచ్చిన 'క్రిష్' సిరీస్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న నేపథ్యంలో, అదే మ్యాజిక్‌ను మరోసారి రిపీట్ చేయాలనే ఆలోచనతో మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాతో చాలా ఏళ్ల విరామం తర్వాత ప్రియాంక చోప్రా బాలీవుడ్‌లో గ్రాండ్ కంబ్యాక్ ఇవ్వనుంది.

## ది ప్యారడైజ్'పై భారీ అంచనాలు..

### జోరుగా నాని గ్రాండ్ ఎంట్రీ సాంగ్ షూట్ ..!

చీఖఅఱ। 'న్యాచురల్ స్టార్ నాని దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ది ప్యారడైజ్' ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ కొనసాగుతోంది. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'దసరా' సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడంతో, ఈ కొత్త ప్రాజెక్టుపై ఇండస్ట్రీలోనే కాకుండా ప్రేక్షకుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ విజయానికే కొనసాగింపుగా ఈసారి మరింత భారీ స్థాయిలో సినిమాను రూపొందిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ శంషాబాద్‌లో ప్రత్యేకంగా వేసిన భారీ సెట్స్‌లో నాని ఇంట్రడక్షన్ సాంగ్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ పాటను సినిమాకే హైలైట్‌గా నిలిచేలా గ్రాండ్‌గా రూపొందిస్తున్నట్లు చిత్ర యూనిట్ చెబుతోంది. నాని కెరీర్‌లోనే ఇది అత్యంత మాస్ మరియు స్టైలిష్ ఎంట్రీ సాంగ్ అవుతుందనే టాక్ వినిపిస్తోంది. పాటలో భారీ డ్యాన్స్ మూమెంట్స్, ప్రత్యేక సెట్స్, వందలాది మంది డ్యాన్సర్లు పాల్గొంటుండటంతో ఈ సీన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో నాని 'జడల్' అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నాడు. రఫ్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో ఆయన కనిపించబోతున్నాడని ఇప్పటికే విడుదలైన పోస్టర్ల ద్వారా స్పష్టమైంది. కథ పరంగా కూడా ఇది యాక్షన్, ఎమోషన్, డ్రామా మేళవింపుతో ఉండబోతోందని సమాచారం. మొదట ఈ సినిమాను మార్చి 26న విడుదల చేయాలని భావించినా, ఇప్పుడు 2026 జూలై 25కు వాయిదా వేసే ఆలోచనలో ఉన్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. హీరోయిన్‌గా కయాదు లోహర్ నటిస్తుండగా, సీనియర్ నటులు మోహన్ బాబు, సోనాలి కులకర్ణి, బాబు మోహన్, తనికెళ్ల భరణి తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. బలమైన నటీనటుల ఎంపికతో సినిమాకు మరింత బలం చేకూరినట్లు అభిమానులు భావిస్తున్నారు.సంగీత బాధ్యతలను రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ చేపట్టడం మరో ప్రధాన ఆకర్షణగా మారింది. ఇప్పటికే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఎస్ఎల్వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. విజువల్స్, టెక్నికల్ విలువల పరంగా కూడా సినిమా హాలీవుడ్ స్థాయిలో ఉండబోతుందని చిత్ర యూనిట్ సంకేతాలు ఇస్తోంది. మొత్తంగా 'దసరా' తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల కాంబోలో వస్తున్న 'ది ప్యారడైజ్' టాలీవుడ్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్‌గా మారింది. రిలీజ్ డేట్‌పై అధికారిక ప్రకటన వెలువడితే అభిమానుల్లో ఉత్సాహం మరింత రెట్టింపు కావడం ఖాయం.




Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,